# Telugu Jyothi

**A Literary Magazine from**
**The Telugu Fine Arts Society**

# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక

http://www.tfasnj.org | March - April 2016 | http://www.telugujyothi.com







# WE COULDN'T BE MORE EXCITED ABOUT THIS MESSAGE

# Yes, WE ARE GROWING

# Yes, WE ARE HIRING

Even in this economy

To Find Out How You Can Bring Your Career to LIFE Contact me Today



**Thevan Theivakumar**, CLF®

Sr. PARTNER, New Jersey Sales Office

**(732) 744-3763**

ntheivakuma@ft.newyorklife.com

**www.ThevanTheivakumar.com**

EOE:M/F/D/V

WE STAND STRONG

JOIN OUR TEAM

NEW YORK LIFE

The Company You Keep®

New York Life Insurance Company 399 Thornall Street, 7th Floor Edison, NJ 08837

# తెలుగు కళా సమితి

## The Telugu Fine Arts Society, Inc

(A tax exempt and not for profit corporation)

54 Erie Ave, Rockaway, NJ 07866

# తెలుగు జ్యోతి

సంపుటి: 33 సంచిక: 2

**మార్చి– ఏప్రియల్ 2016**



**Board of Trustees**
**April 2014 – March 2016**

**President**
***Guru Alampalli***
23 Harold Ave
Edison, NJ08820
(732) 277-8870
president@tfas.net

**Vice-President**
***Madhu Anna***
1105 New Dover Road
Edison., NJ 08820
(201) 647-5447
vicepresident@tfas.net

**Secretary**
***Sreedevi Jagarlamudi***
13 Julie Coart
Somerset, NJ 08873
(732) 470-7055
secretary@tfas.net

**Treasurer**
***Ranga Madisetty***
5 Woodbury Ct
Edison., NJ 08820
(973) 207-0132
treasurer@tfas.net

**Annual Events**
***Indira Vangala***
(908) 692-9346
events@tfas.net

**Youth Services**
***Renu Tadepalli***
(848) 248-7285
youth@tfas.net

**Membership Services**
***Satya Nemana***
79 Oak Creek Rd,
East Windsor, NJ 08520
(732) 762-7104
membership@tfas.net

**IT Services:**
***Srinivas Bharthavarapu***
(347) 668-9861
info@tfas.net

**Community Affairs:**
***V. Vidya Sagar Ammu***
(732) 539-2848
community@tfas.net

**Advisors**
Dr. Ramakrishna Seethala
Anand Paluri
Ram Kolluri

**Past Editor**
Dr. Murty Bhavaraj

**Founder Editor:**
Late Dr. Kidambi Raghunath



**Editor: Diwakar Peri**, Phone (732) 329-3464
Mail articles to: 29 Yorktown Road, Monmouth Jn. NJ 08852 or diwakar.peri@gmail.com

**Associate Editors: Radha Kasinadhuni** - Essays; **Syamaladevi Dasika** - Stories; **Dr. Vaidehi Sasidhar** – Poems; **Bhavaraju Bharati** – Youth & Community News; **Anantha Sudhaker Uppala** Production Support**;**
**Sreedevi Jagarlamudi** and **Renu Tadepalli** representing TFAS Board of Trustees.


## మా మాట

తెలుగు కళా సమితి కొత్త కార్యవర్గం శ్రీ అలంపల్లి గురు సారధ్యంలో కొలువు తీరింది. ఈ సందర్భంగా కొత్త కార్యవర్గానికి తెలుగు జ్యోతి సాదర స్వాగతం పలుకుతోంది. శ్రీని గండి గారి నాయకత్వంలో గత కార్యవర్గం తెలుగు కళా సమితి కార్యక్రమాల్ని కొత్త పుంతలు తొక్కించింది. తెలుగు కళా సమితి 30 వార్షికోత్సవ వేడుకలతో ఆ కార్యవర్గం అందరి అంచనాల్ని అధిగమించి కొత్త రికార్డు నెలకొల్పింది. ఆ కార్యవర్గంలో ముఖ్యులు కొత్త కార్యవర్గంలో కూడా వుండటం వల్ల మనం ఈ కార్యవర్గం నుంచి కూడా అద్భుతాలు ఆశించవచ్చు. దీనికి తగ్గట్టే తెలుగు జ్యోతిలో యువతరానికి, తెలుగు కమ్యూనిటీ సమాచారానికి కొన్ని పేజీలు కేటాయించాలన్న సూచన వారినుండి రావడం మాకు ఎంతో ఆనందం కలిగించింది. తెలుగు జ్యోతి సంపాదక వర్గం ఈ విషయం గురించి సూచనల్ని, రచనల్ని ఎన్నో ఏళ్ళుగా మన పాఠకుల్ని కోరుతోంది. ఇప్పుడు మన కార్యవర్గం కూడా కలసి రావడంతో ఈ విషయంలో మనం కొంత ప్రగతి సాధించవచ్చు.

గత ముప్ఫై సంవత్సరాలుగా తెలుగు జ్యోతి రచనల్ని టైపు చెయ్యడంలో, పూర్తయిన పత్రికని ప్రూఫ్-రీడ్ చెయ్యడంలో, రచనలు చెయ్యడంలో – తెలుగు జ్యోతి సంపాదక వర్గానికి చేయుతనిస్తున్న శ్రీమతి భావరాజు భారతిగారు తెలుగు కళా సమితికి, తెలుగు జ్యోతికి ఆత్మీయురాలు. శ్రీమతి భారతి గారిని తెలుగు జ్యోతి సంపాదకవర్గంలో చేరమని అడగడం,ఆమె మన కోరికని మన్నించి, సంపాదకవర్గ సభ్యులుగా చేరడం జరిగింది. శ్రీమతి భారతిగారికి కృతజ్ఞాతాభినందనలని ఆవిష్కరిస్తూ , ఆమె యువతరానికి , మన కమ్యూనిటీకి సంబంధించిన పేజీలకి బాధ్యత వహిస్తారని తెలియచెయ్యడానికి సంతోషిస్తున్నాం.

## విషయసూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| TFAS కొత్త అధ్యక్షులవారి సందేశం | 4 |
| TFAS మాజీ అధ్యక్షులవారి వీడ్కోలు | 6 |
| నాకు నచ్చిన పద్యం శ్రీమతి రాధ కాశీనాధుని | 7 |
| ఈ సంచికలో కొన్ని కథల గురించి | 9 |
| స్థిత ప్రజ్ఞ డా. ఉమ ఇయ్యుణ్ణి | 10 |
| బాబోయ్ పులిహోర! శ్రీమతి భావరాజు భారతి | 20 |
| శ్రీమతి చల్లా సత్యవతి | 23 |
| సంస్మృతి కె. మహేశ్వర ప్రసాద్ | 23 |
| అపూర్వ కళాకారిణి... శ్రీమతి చల్లా సత్యవతి | 24 |
| ఆకలీ ఆనందరావూ ముళ్ళపూడి వెంకట రమణ | 26 |
| మబ్బువానా – మల్లెవాసనా బాపు | 30 |
| అశ్వమేధ యాగం శ్రీశ్రీ | 33 |
| "అసమాన అనసూయ" వంగూరి ఫౌండేషన్ | 35 |
| సాహిత్య భారతి - విశేషాలు | 37 |
| న్యూజెర్సీ తెలుగు కళా సమితి వారి ఉగాది సంబరాలు | 38 |


కవర్ పేజీ: "తెలుగు కళా సమితి కార్యవర్గాలు"

గతంలో ఎందర్నో తెలుగు జ్యోతికి రచనలు చేయమని అడిగినప్పుడు, రాయాలనే ఉందిగానీ ఎల్లా వ్రాయాలో తెలియడం లేదని సమాధానం వచ్చింది. దానితో మేము ఈ సంచికలో వేరే రంగాల్లో లబ్ధప్రతిష్టులయిన వారి మొదటి కథా రచనల్ని ( మాకు తెలిసినంత వరకూ) ప్రచురించడం జరిగింది. 9 వ పేజీలో ఈ కథలగురించి వివరణ కూడా చదవండి. ఇంటర్నెట్లో ఈ-పుస్తకంగా మారిన తెలుగు జ్యోతిని వెబ్ ఫార్మాట్ లో మార్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ విషయంలో ఔత్సాహికుల్నించి సలహాలు కోరుతున్నాం. తెలుగు జ్యోతి పాఠకులకు "దుర్ముఖి" నామ సంవత్సర శుభాకాంక్షలతో ...

భవదీయుడు దివాకర్ పేరి


The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the opinions of the editors or TFAS.



Dear TFAS Family members:

I wish you a very Happy Ugadi and Happy Telugu New Year!, I am greatly honored and humbled to serve as the President of TFAS for 2016-18. I am grateful to our Board of Trustees, and Advisors, TFAS Members, seniors for their confidence in granting me this opportunity to lead this 30 years plus old organization. With all your support, our goal is to make 2016-18 an incredible, and a meaningful year for TFAS.

I am fortunate to be working with such highly capable team members who are dedicated to our community and the good work that lies ahead of us. TFAS has made enormous contributions in the last 30 plus years. I know you join me in appreciation of the vision and superb leadership of our beloved founders, past presidents, past Board of Trustee, advisors, senior community well-wishers, other National Telugu organizations local leaders and the hard work of volunteers. Also I extend my heartfelt thanks to all our donors and sponsors for their generosity and unconditional support for last 30 years plus.

We will steadfastly continue on the path of deepening and expanding the core mission of TFAS. Our vision is to bring superior programs that will provide highly enriching experiences. Yes, we do have an ambitious and grand agenda for next two years. With your persistent help and support, our TFAS 2016-18 dynamic team is more than ready to undertake the exciting endeavor lying ahead of us.

Please join us on this incredible journey of preserving our Telugu culture and values, the rich traditions will continue to guide us toward becoming a shining light for ourselves and our future generations. Once again, I sincerely thank you for your confidence in me and my team. Here aresome of our Team's objectives.

1. Keep Promoting Telugu Culture, Telugu Fine Arts, Telugu Literature, and create local talent
2. Engaging the youth in to cultural and educational activities to build skills, explore interests, experience contribute to the community.
3. Build the TFAS as a Self-sustainable organization to conduct various events with independent of ticket revenue by working with various sponsor, Donors and Vendors and without compromising quality of program
4. Work with local Community Leaders and all National Telugu organizations build the TFAS Reputation and Values
5. Organize at least one or two Community Events every year like Health Camp, Seminars, Blood drives, walkathons or any other Charity Events
6. TFAS / Telugu Bhavan: Working towards to find the Place to sit All Telugu People, starting with Small place.

Guru Alampalli
President TFAS (president@tfas.net)

Sankara Eye Foundation is working towards eradicating curable blindness in India.

In continued efforts to raise awareness and funds for SEF - we are partnering with Shankar, Ehsaan & Loy for a concert on Saturday, May 14th in Newark Symphony Hall.

Quick Facts:

- India is home to 1/4th of world's curable blind population
- SEF is the largest eye care provider for the under-privileged in the world
- 8 world class hospitals successfully delivering quality eye- care
- There is a successful hospital in Guntur
- Next hospital construction to start in Hyderabad in 2016
- SEF has provided >1.4 million FREE eye surgeries to date




Gastromed Healthcare, P.A.
Excellence in Gastroenterology
PREVENTION & TREATMENT OF DIGESTIVE DISEASES:
• Abdominal Pain Evaluation
• Acid Reflux & Ulcer Treatment
• Liver Disease Treatment & Evaluating
• Colon Cancer Screening
• Gastrointestinal Bleeding Management
• Hemorrhoid & Fissure Treatment
• Irritable Bowel Syndrome
• Ulcerative Colitis & Crohn's Disease
• Gallstones & Gall Bladder Disease
• Pancreatic Diseases
www.gastromedhealthcare.com
Gastromed@aol.com
286 East Main Street, Somerville, NJ
(908) 231-1999
515 Church Street, Bound Brook, NJ
(732) 356-0420
203 Towne Center Dr., Hillsborough, NJ
(908) 359-1639
1140 Stelton Rd., Suite 101, Piscataway, NJ
(732) 339-8810
Stephen R. Shapiro, MD
Lawrence S. Kluger, MD
Jeffrey S. Unger, MD
Surya P. Irakam MD
FACP, FACG
Robert S. Wiesen, MD



**మీ అందరికీ నా కృతజ్ఞతలు!! హృదయ పూర్వక శుభాభినందనలు!!**

Two years ago in April 2014, current TFAS trustees took oath with a lot of enthusiasm and energy and continued to display the same till this date. As a team our team has accomplished so many things for TFAS that it has set the bar very high for future teams. I am so proud and fortunate to serve as secretary and president of this great 30+ year old organization.

There is no doubt there will always be differences in the way individuals think and differ with various ideas. At the end of the day, our team has produced much more results than any other team in the history of TFAS. I thank each and every trustee for their contribution. To mention few accomplishments, we have conducted music workshops, with Dr. Shobharaju, conducted a memorable 30th anniversary event with more than 3000 people that is remembered as the best for TFAS in 30 years. Conducted various community events, raised funds for HudHud, conducted cloths drive, implemented by-laws and got commitments of more than million dollars for TFAS community center.

**I offer my sincere "Thank you"** to each and every trustee, community leader, advisors, by-laws committee and all senior members of the organization for their generous support to make the last 2 years as president a successful and memorable one! I want to say that I will continue to help and promote TFAS in whatever way I can! **Thank you all for your support!!** I look forward to working with TFAS as volunteer!

Sincerely
Srini Gandi
President TFAS (2014-16)






## నాకు నచ్చిన పద్యం - కోటికెత్తిన పడగలు

శ్రీమతి కాశీనాథుని రాధ, డోవర్, న్యూజెర్సీ

అనగనగా ఒక రత్నాల వ్యాపారి. అతను చాలా పెద్ద ఎత్తున వ్యాపారం చేసి బోలెడు సంపాదించి '**కోటికి పడగలెత్తాడు**'. ఇలాంటి వాక్యాలు చిన్నప్పుడు అందరం కథల పుస్తకాలలో చదువుకున్నాం. అంతేకాదు '**వాడు కోటికి పడగలెత్తాడు**' అన్న మాట ఎన్ని సార్లు మనం అనలేదు? వినలేదు? కాని అసలు 'కోటికి పడగలెత్తడం' అంటే ఏమిటి అన్న ఆలోచన, మీ సంగతి ఏమో కాని, నాకు మటుకు ఎప్పుడూ రాలేదు. ఇదే కాదు మన వ్యవహారంలో ఎన్నెన్నో మాటలు, లోకోక్తులు యథాలాపంగా వాడుకుంటాం గాని వాటి అర్థం గురించి లోతుగా ఆలోచించం.

మన తెలుగు వాళ్ళ అదృష్టం కొద్దీ అనగనగా 'ఒక రత్నాల వ్యాపారి' లాగే, అనగనగా తెలుగు దేశాన్ని ఏలిన 'కన్నడ రాయడు' ఒకడున్నాడు. అతడే సాహిత్యసమరాంగణ సార్వభౌముడైన శ్రీకృష్ణదేవరాయలు. ఇతగాడు వ్రాసిన సంస్కృత కావ్యాలు బోలెడున్నాయట గాని మనకు లభిస్తున్నది 'విష్ణుచిత్తీయం' లేదా 'ఆముక్తమాల్యద' అనే తెలుగు ప్రబంధం.

రాయలు వర్ణనాప్రియుడు. లోకాన్ని గురించి, లోకుల గురించి, వారి వృత్తులు ప్రవృత్తులు వీటి గురించి ఈయనకు అపారమైన పరిజ్ఞానం ఉంది. తనకు తారసపడ్డ ప్రతివస్తువుని, విషయాన్ని జ్ఞాపకాల పొరలలో పదిల పరుచుకుని వెంట తీసుకువెళ్ళడం ఈయనకు అలవాటు. అంతటితో ఆగాడా అంటే... లేదు. ఈ రాజు తన జ్ఞాపక భాండాగారంలో ఉన్న విషయాలనన్నిటినీ ఆముక్తమాల్యదలో చేసిన వర్ణనల ద్వారా అందరికి విరివిగా పంచిపెట్టిన దాత. అందువల్లే ఆముక్తమాల్యదలో వర్ణనల నిడివి పెరిగి, కథా వస్తువు కుంటుపడి, 'అసలు కన్నా వడ్డీ ఎక్కువ' అన్న తీరు తిన్నగా కనబడుతుంది. ఈ రాజుగారు అన్వయ కాఠిన్యతను, శబ్ద కాఠిన్యతను కలబోసి, నారికేళ పాకంగా రంగరించి తన కావ్యం అయిన ఆముక్తమాల్యదలో పోసి, ప్రౌఢప్రబంధంగా దానికి తెలుగు సాహిత్య సామ్రాజ్యంలో పెద్ద గద్దె వేసి కూర్చోబెట్టాడు. ఇది కొరకురాని కొయ్య, రాయలు పండితుల కోసమే దీన్ని వ్రాశాడు, అసలు అతగాడు దీన్ని వ్రాయనే లేదు – అంటూ ఎందరు ఎన్ని అనుకున్నా, ఏమని అనుకున్నా 'ఆముక్తమాల్యద' గొప్ప ప్రబంధం అన్న విషయం మాత్రం అందరు ఒప్పుకోవలసి వచ్చింది.

ఏమాటకి ఆ మాటే చెప్పుకోవాలి. వర్ణనలలో రాయలు విప్పిచెప్పినన్ని సంగతులు మరెవ్వరూ చెప్పలేదు. ఇక పోతే 'కోటికి పడగలెత్తడం' అన్న అసలు సంగతికి వద్దాం. రకరకాల కథలకు లంకె పెడుతూ, గొలుసులా కట్టిన ఈ ఆముక్తమాల్యదలో కథను గురించి మాట్లాడుకోవడం అంత సులువైన పనికాదు.

మొదటి ఆశ్వాసం విష్ణుచిత్తుడు ఉండే విల్లిపుత్తూరు వర్ణనతో మొదలై, విష్ణుచిత్తుని గుణగణాలు,అతని జీవన విధానం,అతిథి మర్యాదలు వీటి వర్ణనతో ముగుస్తుంది. రెండవ ఆశ్వాసంలో విష్ణుచిత్తుడు భగ వంతుని ఆదేశాన్ని అనుసరించి పాండ్యరాజు సభలో విష్ణువే విశిష్ట దైవమని ప్రతిపాదించడానికి మధురానగరానికి వస్తాడు. దీనికి పూర్వరంగాన్ని అమరుస్తూ, మధురా పట్టణ వర్ణనతో ప్రారంభం అవుతుంది రెండవ ఆశ్వాసం.

మధురలో ఉన్న సిరులు, సంపదలు, మణులు, మాణిక్యాలు, ముత్యాలు,రత్నాలు, ఆఖరికి ఇళ్ళు కట్టుకోవడానికి వాడుకున్న గంధపు చెక్కలతో సహా వివరంగా చెప్పడం జరుగుతుంది. అటుతరువాత బంగారు కోటలు, కోటకొమ్మలు, ఆకోటని చుట్టిన కందకాలు, మబ్బులని దాటిన మేడలు,పుష్పలావికలు – వీటన్నిటిని తనివితీరా వర్ణించేక, ఆనగరంలోని చాతుర్వర్ణాల ప్రజలను, వారి ధర్మనిరతిని గురించిన వర్ణన సాగుతుంది. ఆ పట్టణంలోని బ్రాహ్మణులు అనేకమైన యజ్ఞాలను చేయడంవల్ల తమ అరచేత ఉన్న అగ్ని, దానం జలంతో తడిసి ఆరిపోతుందనే అనుమానంతో దానం కోసం చేతిని చాచరట. అక్కడి క్షత్రియ వీరులు ఎంత పోటు మానిసులంటే, వాళ్ళు యుద్ధసమయంలో కూడా కవచాలను ధరించరట. అంతేకాదు తమ ప్రభువులనుండి బహుమానాలను,సన్మానాలను పొందాలనే పేరాశతో తమ పరాక్రమాన్ని ప్రదర్శించరట. ఈ విధంగా వివరిస్తూ .. ఆ ఊరిలో ఉన్న వైశ్యజాతిని వర్ణించే సందర్భంలోనిది కింది పద్యం.

***శా. దంభాపేత వితీర్ణతోయములు రథ్యం దొట్టి, హట్ట స్థిత***
***స్తంభంబు ల్చిగిరించుచున్నవి యన, న్ధర్మైక నిత్యార్జనస్***
***సంభూతంబగు పైడి కోటి కొకటై, నానాటికిస్ హెచ్చు చ***
***య్యం భోదావళిఁగప్ప గేతువుల్ వైశ్యశ్రేణి పొల్చు బురిస్.***

**(ఆముక్తమాల్యద. ద్వితీయాశ్వాసము. ప.35)**

పురిన్ వైశ్యశ్రేణి దంభాపేత వితీర్ణ తోయములు రథ్యన్ తొట్టి, హట్ట స్థిత స్తంభంబుల్ చిగిరించుచున్నవి అనన్, కేతువుల్ ధర్మైకని త్యార్జనన్ సంభూతంబగు పైడికోటికి ఒకటై నానాటికిన్ హెచ్చుచు, ఆ అంభోదావళిన్ కప్పన్ పొల్చున్. – అన్నది అన్వయం.

పురిన్ = పట్టణంలో (మధురలో), వైశ్యశ్రేణి = వ్యాపారుల వీధి, దంభ ఆపేత = కపటం లేని, వితీర్ణ తోయములు = దానము చేసినప్పుడు పోసిన నీళ్ళు , రథ్యన్ తొట్టి = నగర మధ్య వీధిలో వ్యాపించి (ప్రవహించి), హట్ట స్థిత స్తంభంబుల్ = అంగడి వీధిలో నిలబెట్టిన స్తంభములు, చిగిరించుచున్నవి అనన్= చిగురిస్తున్నాయా అన్నట్లు, కేతువుల్ = జండాలు, ధర్మైక ఆర్జనన్= ధర్మ భద్దమైన సంపాదన వల్ల, సంభూతంబు అగు = కలిగినవి అయిన, పైడి కోటికి = కోటివరహాలకు (బంగారు), ఒకటియై = ఒక్కొక్కటిగా, నానాటికిన్ హెచ్చుచున్ = దినదినమునకు ఎక్కువ అవుతూ, ఆ అంభోదావళిన్ కప్పన్ = ఆ మేఘముల వరుసని కప్పివేస్తూ, పొల్చున్ = శోభిస్తున్నాయి.

'ఆ మధురా పట్టణంలో ఉన్న వైశ్యులు, తమ వృత్తి విద్యలో ఉద్ధతులై, కోటానుకోట్లు సంపాదిస్తున్నారు. వారు కపటం లేని నిర్మలమైన బుద్ధితో దానాలు చేస్తూ వదిలిన జలం నగరం నడుమ ఉన్న మార్గంలో వ్యాపించి, అక్కడ నిలబెట్టిన స్తంభాలు చిగురిస్తున్నాయా అన్నట్టు వాటిమీద ఈ వ్యాపారులు కట్టిన ఎర్రని జండాలు వారి ఐశ్వర్యాన్ని చాటుతూ ఆకాశమంత ఎత్తున ఎగురుతున్నాయి.' అన్నది పై పద్యం లోని భావం. మధురలో ఉన్న వర్తకులు ధర్మబద్ధమైన వ్యాపారాన్ని చేస్తారు. తమకు వ్యాపారంలో ఒక్కొక్క కోటి పైడి వరహాలు లాభం వచ్చినప్పుడు, దానికి గుర్తుగా ఏంతో గర్వంగా ఒక జండాను తమ సౌధం ముందు స్తంభాల మీద ఎగురవేస్తారు. ఆ పట్టణం ఎంత సుభిక్షంగా ఉందంటే ఈ జండాల సంఖ్య అక్కడి అంగడి వీధుల్లో నానాటికి పెరుగుతూనే ఉంటుందట.

మరి ఆ వర్తకులు మహా సంపన్నులే కాదు గొప్పదాతలు కూడా. రోజు రోజు కపటం లేని నిర్మలమైన బుద్ధితో దాన ధర్మాలు కూడా చేస్తున్నారు. వారు దానాలు చేసిన సందర్భంలో వదలిన నీళ్ళు బజారు వీధిలో పారి, అక్కడ పాతిన కొయ్యస్తంభాలను విరివిగా చిగురింప జేస్తున్నాయా అన్నట్టు ఆ ఎత్తైన స్తంభాల మీద ఉన్న పతాకాలు మేఘాల వరుసల్ని కప్పేస్తూ ప్రకా శిస్తున్నాయి. చక్కగా నీరు తగలడం వలన ఎండిన కొయ్యలు కూడా ఎర్ర చిగుళ్ళు వేసే అవకాశం ఉంది.

**'గగనభాగంబెల్ల కప్పి క్రాలుచు బెగ డడరించెన్ ఉగ్రంపు పడగ పటుపు'**(మహాభారతం. విరాట పర్వం. ఆశ్వా.4 ప. 4)

**'మణిమయోరగారుచిజాలమహితమైన పడగ వాడు కురుక్షితిపతి'** (మహాభారతం.విరాటపర్వం. ఆశ్వా.5. ప.4)

ఇవి మనకు 'పడగ' అన్న మాటకి 'జండా' లేదా 'పతాక' అనే అర్థం ఉన్నదన్న విషయం తెసిందే అనడానికి ఉదాహరణలు. అయినా 'కోటికి పడగలెత్తడం'లో ఉన్న 'పడగ' గురించి మనం అంతగా ఆలోచించ లేదు మరి. కృష్ణరాయలు మాత్రం ఇటువంటి సంగతులనెన్నిటినో పనికట్టుకుని, విడమరిచి మరీ చెప్పేడు. ఇలా లోకసామాన్య మైన విషయాన్ని తీసుకుని, దానికి తన ఊహాశక్తిని జతపరచి, చదువరులని అబ్బుర పరచడంలో రాయలకున్న నేర్పు మరెవరికి లేదనే చెప్పాలి.


**AAA CHECKER**



**Airport taxi & Limo Service**

☎ **CALL (732) 486-5161; (732) 689-0161**

**WWW.AAACHECKER.COM**
**aaachecker@gmail.com**

**Pickup / drop-off to EWR, JFK and LaGuardia**

**(Telugu speaking drivers available - 10 % discount for TFAS members)**

**ఈ సంచికలో మూడు కధల గురించి ...**

తెలుగు కధ అంటే మనకి చాలా కధలు గుర్తోస్తాయి. శ్రీపాద వారి "వడ్ల గింజలు", గురజాడ వారి "దిద్దుబాటు", మునిమాణిక్యం వారి "కాంతం కధలు" వగైరా. సాహిత్యపు విలువల దృష్ట్యా ఇవి చాలా గొప్ప కధలు. అయితే ఈ సంచికలో మేము ప్రచురించిన మూడు కధలూ ప్రత్యేకమయినవి. వీటిని మన జీవితాలతో, మనకి తెలిసిన జీవనశైలితో సరిపోల్చుకోగలం. ఈ కధల్లో మనకి తెలిసిన జీవన సంఘర్షణ కనిపిస్తుంది. పైగా ఈ రచయితలు ఫక్తు "కధా" రచనలో లబ్దప్రతిష్టులు కారు. ముళ్ళపూడి వెంకట రమణ గారు సినీ మరియు వ్యంగ రచయిత. బాపు గారు ప్రపంచ ప్రసిద్ధి పొందిన చిత్రకారులు. శ్రీ శ్రీ గారు గొప్ప కవి. వీరిలో బాపుగారు గీతలే గానీ రాతలు వ్రాసినట్లు కనపడదు.

ముందుగా ముళ్ళపూడివారి "**ఆకలి-ఆనంద రావు**". ఈ కధకి హైలైట్ బాపు గారు గీసిన బొమ్మ. ఇది చూసే "ఇడ్లీ కన్నా పచ్చడే బాగుంది" అనుకుంటే ఆశ్చర్యం లేదు. ఆనందరావు నీడ, నీడలో పొట్ట భాగంలో ఖాళీ కన్నం చూపించడంతో బొమ్మ చూడగానే ఈ కధ నేపధ్యం కొంత తెలిసిపోతుంది. ముళ్ళపూడివారి "కోతి-కొమ్మచ్చి" చదివినవారికి ఈ కధలో ఆనందరావు ఎవరో చెప్పకనే తెలుస్తుంది. తను ఆకలితో వుండి, "నేను నాలుగు రోజుల్నించి ఆకలితో వున్నాను. వాడు పాపం ఒకరోజే. నేను సీనియర్ని – తట్టుకోగలను" అంటూ తన దగ్గర వున్న డబ్బు ఇంకో ఆకోన్నవాడికి ఇవ్వడం రమణ గారికే చెల్లింది. ఆకలితో ఉన్నవాడికి ఇంకోడి ఆకలి బాగా తెలుస్తుంది అనేది రమణ గారి ఫిలాసఫీ. ఈ కధలో మొదటి రెండు పేరా గ్రాఫుల్నీ చదవండి. ఇవాళ వచనకవిత్వం పేరుతొ వచ్చే "వచనం" కన్నా చిక్కటి కవిత్వం కనిపిస్తుంది.

రెండో కధ "**మబ్బు వానా-మల్లె వాసనా**"- బాపు (అవును బాపు-రమణులలో మొదటాయనే) గారి రచన. ఇది కధలు రాస్తానని బెదిరించడమే కానీ రాసిన పాపాన పోని రమణ గారిని బ్లాక్-మెయిల్ చెయ్యడానికి, బాపూ గారే వ్రాసి రమణ గారి పేరుతొ పబ్లిష్ చేసారన్నదో పుకారు. ఆకలీ-ఆనంద రావూ"లోనూ–ఈ కధలోనూ శిల్పం ( మాట బావుందని వాడాను) గమనిస్తే ఇందులో వ్యంగం పాలు తక్కువ. కధానాయక మాత్రం రెండింట్లోనూ "సీత" కావడం యాధృచ్చికం అయివుండదు. సీగ్నానప్రసూనాంబలాగే సీత కూడా వీళ్ళ ఫ్రెండ్ అయ్యుంటుంది. రమణ గారి కధల్లో కనిపించని "నాస్తాల్జియా" ( గతం తాలూకు వాసనలు) – రొమాంటిక్ టచ్ (శృంగార భావన అనచ్చా?) ఈ కధలో కనిపిస్తాయి. "చాల్లెండి సంబడం – ఇంక పక్కకి జరగండి" అనే బాపు మార్కు విరుపు కూడా కనిపిస్తుంది.

ఇకపోతే ముచ్చటగా మూడో కధ "**అశ్వమేధ యాగం**", విప్లవకవి శ్రీ శ్రీ రచన. ఇది వచన కవితని ఆకాశ మార్గం పట్టించిన కవి వ్రాసిన నేలబారు వాడి కధ. వ్యసనాలకి బానిస అయినవాడు కన్నతల్లి మరణశయ్యపై ఉందన్న వార్త తెచ్చిన టెలిగ్రాంని కూడా ఆ దౌర్భాగ్యపుఅలవాటు కోసమే వాడుకుంటాడన్న పచ్చి నిజాన్ని నగ్నంగా చూపిన కధ. ఇందులో జీవితమే తప్ప కధ లేదు. వర్ణనలు లేవు. మనిషి తాలూకు బలహీనత వుంది. సంఘర్షణ వుంది. ఆఖరికి భంగపాటుపడ్డ "అత్యా"శాజీవి వున్నాడు. ఇది ఫక్తు జీవితం. మనకెదురయ్యే అనేక జీవితాల్లో ఒక జీవితం. ఇది చదివాక ఇల్లాంటి కధ నేనూ రాయగలనని మీరనుకుంటే మాకేమీ అభ్యంతరం లేదు.

ఇంతకీ ఈ కధల ద్వారా మనకి తెలిసేదేమిటంటే – మన జీవితాల్లోంచే కధలోస్తాయ్!! మనలాంటి వాళ్ళే అవి రాస్తారు. ఒక సినీ రచయిత, ఓ చిత్ర కారుడు – ఓ కవి కధలు రాయగా లేనిది, అమెరికాలో వున్న మీరందరూ కధలు రాయలేడా? ప్రయత్నించాలి గానీ ... ( ఇది మీకు కొంచం "గాలి" కొట్టడానికే గానీ ... బాపు-రమణ; శ్రీశ్రీ లని చిన్నబుచ్చడానికి కాదన్నది మా మనవి)

"మీకు ఎల్లాంటి భార్య కావాలనుకుంటున్నారు?" అని ఓ ప్రొఫెసర్ క్లాస్ లో కుర్రాళ్ళని అడిగాడు. "చంద్రుడి" లాంటి భార్య కావాలన్నాడు ఓ కొంటె కోణంగి. "అంటే చల్లగా, సౌమ్యం గా ఉండాలా" అని అడిగాడు ప్రొఫెసర్. "కాదండీ .." వయ్యారాలు పోయాడు ఆ కుర్రాడు. "అంటే తెల్లగా .." అంటున్న ప్రొఫెసర్ మాటకి అడ్డొచ్చి, "కాదెహె ... రాత్రొచ్చి, పొద్దున్నే వెళ్లి పోవాలనమాట" ... మెల్లిగా చెప్పాడా కుర్రాడు. ప్రొఫెసర్ నోట్లో మాట రాలేదు.

# స్థిత ప్రజ్ఞ

డా. ఉమ ఇయ్యుణ్ణి

"సునీతా, నువ్వేనామ్మా వచ్చావా!"

"ఆ, నేనే అత్తయ్యా, వస్తున్నానుండండి" గరాజ్ డోర్ వేసేసి, గబగబా బేస్-మెంట్ మెట్లు ఎక్కి వచ్చింది డా. సునీతా రావ్, తన హాస్పిటలోనే కాక, కమ్యూనిటిలో కూడా మంచి మనిషి అని పేరు తెచ్చుకున్న గైనకాలజిస్ట్.

"ఇవాళ ఎలా ఉంది మీకు, లేచి కొంచెం అటూ ఇటూ తిరిగారా లేదా?"చేతిలో ఉన్న కోటు ప్రక్కన ఉన్న కుర్చీలో పడేస్తూ అడిగిన సునీత అంతలోనే తన పొరబాటు గ్రహించి ఆ కోటు తన గదిలోని క్లాజెట్ లో పెట్టేసి, చేతులు కడుక్కుని వచ్చింది. అత్తగారి గదిలోకి వెళ్ళి, ఒకసారి పలకరించి, ఆవిడ దిండు సరిచేసి,"టీ తెచ్చి ఇవ్వనా"అని అడిగింది.

"ఇవ్వాళ వద్దులేమ్మా, ఐదు దాటిపోయిందిగా"అన్న ఆవిడ సమాధానంలో "నువ్వు ఇరవై నిముషాలు ఆలస్యంగా వచ్చావు, నా కివాళ టీ యోగం లేదు"అని ధ్వనించింది సునీతకి, కానీ అలాటివి ఇగ్నోర్ చెయ్యడం నేర్చుకుంది కాబట్టి ఇంకా ఇలా ఉండగలుగుతున్నది అనుకున్న సునీత తనకోసం టీ చేసుకుంటూ, రాత్రికి ఏం వండడమా అనుకుంటూ గతంలోకి జారిపోయింది.

తమ పెళ్లి అయిన సంవత్సరం లోనే తనూ, భర్త నారాయణరావు ఎన్నో కలలుమూట కట్టుకుని, క్రొత్తగా చేతికందిన ఎం.ఎస్.; ఎం.డి. డిగ్రీలు పుచ్చుకుని, తెలిసినవారి దగ్గర టికెట్ డబ్బు అప్పు పెట్టుకుని నలభై సంవత్సరాల క్రితం అమెరికా వచ్చారు. అతను సర్జను, తను గైనకాలజిస్ట్. ఇంకేముంది, ప్రపంచమంతా తమ అధీనంలోనే ఉందని, చదువులో ఇద్దరూ పరాకాష్ట నందుకున్నారని, అప్పుడు ఎంత ధీమా!

ఆ రోజుల్లో, వచ్చిన వాళ్ళు ఎంతోమంది తమలాంటి పరాయి దేశస్థులే, ఒక్కోసారి మనకి పోటీ మన భారతీయులే అని



అర్ధమయింది రెండు ఇంటర్వ్యూలకి వెళ్లేసరికి. అంతేకాక తమ సీనియర్స్ లో కొంతమంది తమ ఫీల్డ్ లో ఉద్యోగం రాక సబ్జెక్టు మార్చుకున్నవారిని చూస్తే మతి పోయింది సునీతకి."అయ్యో, ఇన్నేళ్ళూ కష్టపడి చదువుకున్నది వదులుకుని, ఇప్పుడు ఇంకో సబ్జెక్టు నేను చెయ్యలేను, చెయ్యను"అని చెప్పేసింది భర్తతో."నేనూ అంతే సునీతా"అన్నాడతను ధృడంగా. సరే, అప్పటికది బానే వుంది, తామిద్దరూ చిన్న వాళ్ళు, ఉత్సాహం వోర్పు ఉన్నవాళ్లు, కాబట్టి ఇద్దరూ నిర్ణయించుకున్నారు, ఎన్నేళ్ళు పట్టినా సరే, ఇద్దరూ కలిసి ఒక ఊళ్ళోనే ఉండాలని, తమతమ స్పెషాలిటీస్ మాత్రమే కొనసాగించాలని.

ఫలితం, తోటి స్నేహితులు నాలుగయిదు సంవత్సరాలలో రెసిడెన్సి ముగించుకుని సంపాదన మొదలెడితే తామిద్దరూ చదువులు ముగించి సంపాదన పరులు అవటానికి పూర్తిగా పది సంవత్సరాలు పట్టింది. అయినా,ఏ బెంగా లేదు, తనది భర్త రావుది ఒకే రకమైన అభిప్రాయం కాబట్టి. అతని ట్రైనింగ్ పూర్తి అయేదాకా తను ఇంటిపట్టునే ఉండి ఇద్దరు పిల్లల్నిపెంచింది. దేశం వచ్చి, అవసరమైన పరీక్షలన్నీ ముగించి, తను ట్రైనింగ్ మొదలు పెట్టేసరికి, ఇంటర్వ్యూలో వాస్తవం చేదుగా ఎదురు నిలిచింది."నీ కెరీర్ లో ఆరు సంవత్సరాలు గ్యాప్ ఎందు కుంది?" అని అడిగిన ప్రొఫెసర్ కి తను అతి తెలివిగా, "ఆరు సంవత్సరాలు వృధా చెయ్యలేదు, మాకు ఇద్దరు పిల్లలున్నారు"అని చెప్పింది. ఆయన తనకేసి వింతగా చూసి,"అయితే?"అన్నారు. ఆ తరువాత సెలెక్టు అయ్యాక, ట్రైనింగ్ నాలుగేళ్ళూ, వీలయినప్పుడల్లా ఆట పట్టిస్తూనే ఉన్నారాయన."యూ నో, డాక్టర్ రావ్... డిడ్ హెర్ ఇనీషియల్ ట్రైనింగ్ ఎట్ హోమ్ విత్ హెర్ కిడ్స్" అని. స్టవ్ మీద పెట్టిన పాలు పొంగడంతో, ఆలోచనా ప్రపంచం లోంచి వాస్తవం లోకి వచ్చింది సునీత. గత పది సంవత్సరాలుగా తమతో ఉంటున్నా కూడా అత్తగారు సుందరి అలవాట్లు ఒక్క రవ్వంత కూడా మారలేదు. ఎంత పని ఉన్నా సరే, టీ మైక్రో వేవ్ లో పెట్ట డానికి వీల్లేదు. అసలు మైక్రో వేవ్ వాడడం అంతగా ఇష్టం ఉండదు ఆవిడకి. తను రెసిడెన్సి లో చేరగానే కొన్న మొదటి వస్తువు మైక్రో వేవ్. బాబోయ్! అది లేకపోతె తను వంటింట్లో సగం పని అయినా చేయగలిగేదా? మామగారు పోయాక, నారాయణరావు పెద్దకొడుకు అవడంతో సహజంగా ఆవిడ తమ దగ్గరే ఉంటానని ఖచ్చితంగా చెప్పేశారు. తామిద్దరూ సర్జికల్-ఫీల్డ్ లో ఉన్నారు, పిల్లలింకా హై స్కూల్ దాటలేదు. వాళ్ళని జాగ్రత్తగా పెంచుకోవడం కోసం తామిద్దరూఎన్నో వదులుకున్నారు. ఒకళ్ళు ఇంటికొస్తే ఇంకొకళ్ళు వెళ్లి రౌండ్స్ చేసి, పిల్లలకి తామిద్దరిలో ఎవరో ఒకరు వున్నా, భార్యా భర్తలిద్దరూ చాలామటుకు నోట్స్ ద్వారానే సంభాషించుకునేవారు. అప్పుడు సెల్ ఫోన్లు ఇంత విరివిగా లేవు కూడా,

ఆలోచనల్ని కొంచెంసేపు కట్టిపెట్టి సునీత అత్తగారికి చిన్న స్టీల్-గ్లాసు లోనూ, తనకి కప్పులోనూ టీ పోసుకుని, చెరో


**With Best Compliments from:**

Cosmic
Stone & Tile Distributors

502 (formerly 475) Jersey Avenue, New Brunswick, NJ 08901
Tel: (732) 937 5400 Fax: (732) 937 6969 www.cosmicstone.com

*Wholesale distributors of:*

*Slabs & Tiles:*
Granite, Marble, Onyx
Glass & Jade
Limestone, Travertine & Quartzite
Silestone

*Tiles:*
Polished Porcelain & Glazed Porcelain
Ceramic & Concrete
Limestone & Travertine
Engineered Stone

*New Jersey's Sole Distributor for:*
SILESTONE
*Also available are beautiful mosaics, chair rails, bullnose and medallions!*

రెండు బిస్కట్లు పట్టుకుని అత్తగారు సుందరమ్మ గారి గదిలోకి వచ్చింది."ఫరవాలేదులెండి అత్తయ్యా, మీకు నిద్ర పట్టకపోతే టీ.వీ. లో ఏదైనా మంచి ప్రోగ్రాం పెడతాను. ఈ పూటకి టీ తాగెయ్యండి ప్లీజ్"అంది. ఇంక ఆవిడ ఏమీ గొడవ చెయ్యలేదు."హమ్మయ్య, ఇవాళ్టికిగండం గడిచింది" అని నవ్వుకుని, సరే చెప్పండి ఏం వండను రాత్రికి? మీరు లేచి వచ్చి కూర తరగగలరా ?"అంది నెమ్మదిగా. ఆవిడ మొహం విప్పారింది. పిల్లలు వీకెండు కదా వచ్చేది, మనం ముగ్గురమే,"ఇవాళ్టికి అబ్బాయికిష్టమైన కాకర కాయలు చేసేయ్". చేదు మొహం పెట్టింది సునీత. తనకి కాకర కాయ పెద్దగా ఇష్టం లేదు కాని కొడుక్కి చేసిపెట్టాలన్న ఆవిడ తాపత్రయానికి నవ్వుకుంది చిన్నగా. ఎంత పని వున్నా సరే, రోజు సాయంత్రం మాత్రం విధిగా అత్తగారి దగ్గర ఒక అరగంట గడుపుతుంది సునీత. ఆవిడ తమతో ఉండటానికి నిర్ణయించుకుని, మన దేశం వదలి వచ్చిన రోజున, ఎంతో హడావిడిగా సందడిగా ఉండే ఆవిడ మూగవోయినట్లుంటే భరించలేకపోయిన సునీత, ఆ నిర్ణయం తీసుకుంది. ఒక్కోసారి కుదరకపోయినా, హాస్పిటల్లో ఆలస్యమయినా, పాపం ఆవిడ అర్థం చేసుకునేవారే కానీ ... ఒకటి రెండు రోజులు ముభావంగా ఉండేవారు. అది సునీతకు చాలా కష్టంగా అనిపించేది. తను మాత్రం కావాలని నిర్లక్ష్యం చేస్తుందా? నారాయణరావుకి ఇలాటివేవి అర్థం కావు. తనకంటే అత్త గారు కాని అతనికి తల్లేగా, ఆట్టే పట్టించుకోడు."నువ్వు మరీ సెన్సిటివ్"అంటాడు.

సరే ఇంక ఆలోచనలు కట్టిపెట్టి, రేపు కొడుకు సంతోష్ కాలేజి నుంచి వస్తాడా, ఈసారి కూడా ఏవో ఎసైన్మెంట్లు ఉన్నాయని రానంటాడా, అని అనుకుంటుండగానే సుందరమ్మ గారు అడిగేసారు,"సునీతా, సంతోష్ ఇంటికొచ్చి రెండు వారాలు దాటలేదూ?" అని."అవునత్తయ్యా , అదే ఆలోచిస్తున్నాను"అంది పరధ్యానంగా.

"అయినా ఏమిటోనమ్మా, మేమిలాటివి ఎరగం, పిల్లాడు" ఆ" అంటే ఆగేవాడు డాక్టరయ్యాక కూడా, మనవల దాక వచ్చేసరికి, మనం భయపడుతూ పెంచాల్సి వస్తోంది" నెమ్మదిగా అన్నా కూడా, సునీతకి మనసు చివుక్కు మనిపించింది. నిజమే, తన తల్లి కూడా ఇక్కడకి వచ్చినప్పుడు"సునీ, ఎన్ని చెప్పు, మీ పిల్లలకన్నా మా పిల్లలు మంచివాళ్ళే" అని. ఇద్దరూ కలిసి నవ్వుకునేవాళ్ళు. తను చెప్తే చెల్లెలు సుమతి కూడా"అమ్మ భలే



చమత్కారంగా చురకలు వేస్తుందే"అనేది. తనకన్నా మూడేళ్ళు చిన్నదయిన సుమతి కంప్యూటర్ సైన్స్ చేసి, తనతోపాటే పనిచేస్తున్న బెంగాలీ అబ్బాయిని పెళ్లి చేసుకుంది. ముందర తల్లీ తండ్రి అంతగా ఇష్ట పడకపోయినా, సుభోద్ ని, అతని కుటుం బాన్ని కలిశాక వొప్పుకున్నారు. నిజంగా చాలా మంచి ఫామిలి వాళ్ళది. ఎప్పుడూ నవ్వుతూ సరదాగా ఉంటారు అతని పేరెంట్స్, చెల్లెలు షీలా.

తన పెళ్లి విషయం తల్చుకుంటే మాత్రం ఎప్పుడూ ఒక సందేహం వస్తుంది సునీతకి. ఒకవేళ నారాయణరావు తమ కులం కాకపోతే, తను పెద్ద కూతురు కాబట్టి, అమ్మ ఊరుకునేదా? పెళ్లి కావాల్సిన ఇంకో ఆడపిల్ల ఉందని వాదించేది కాదూ, ఏది ఏమైనా తన అదృష్టం బాగుండి అలాటి గొడవేం రాకుండానే తన పెళ్లి జరిగిపోయింది. తనూ డాక్టరే కాబట్టి, నారాయణరావు పెద్దకొడుకు కాబట్టి అతని మాటా చెల్లి, వాళ్ళింట్లో కూడా వొప్పుకున్నారు. అయినా తన తండ్రి తను స్వంత నిర్ణయం చేసుకుందని కొన్నాళ్ళు తనతో మాట్లాడటం మానేయ్యలేదూ! ఏం పెద్దలో, ఏం పట్టుదలలో! నిట్టూర్చింది సునీత. తండ్రి తన పెళ్లి జరిగి, దాదాపు ఒక ఏడాది దాటాక, అమెరికా వచ్చేసాక మళ్ళీ సరిగ్గా మాట్లాడ్డం మొదలెట్టారు.

సుమతి పెళ్ళికి తను పసిపాప శ్వేతతో వెళ్ళి నప్పుడు, మనవరాలిని మాత్రం నెత్తి కెక్కించుకున్నారు. ఆలోచన లతోటే మనసంతా బిజీగా ఉన్నా, అలవాటు ప్రకారం స్టవ్ మీద కుక్కర్ లో పప్పు, బియ్యం పెట్టేసరికి అత్తగారు మెల్లిగా వాకర్ పట్టుకుని, బల్లమీద పెట్టిన కాకర కాయలు తరగడం కోసం రావడం చూసి, గబగబా కుర్చీ జరిపింది సునీత.

"సునీతా, శ్వేత చదువు అయిపోతోంది కదా, పెళ్లి మాట ఏం చేసావు?" సుందరమ్మ గారి ప్రశ్నకి ఉలిక్కి పడింది సునీత.

"అదేమిటి అత్తయ్యా, అది గ్రాడ్ స్టడీస్ కి వెళ్తానని చెప్పిం దిగా!"

"అయితే మాత్రం పెళ్లి చెయ్యరా ఏమిటి? అదేదో నేను ఉండగానే చేసేస్తే నాకూ తృప్తిగా ఉంటుంది. ఈసారి ఇంటికొచ్చి నప్పుడు నేనే అడుగుతానుండు దాన్ని. అది నామాట కాదన దు". అంత ధీమాగా చెప్తున్న అత్తగారిని చూసి, ఈవిడ అంటున్న ది నా కూతురు శ్వేత గురించేనా? తనకి తెలియకుండా వీళ్ళు పెళ్ళిగురించి ఎప్పుడు మాట్లాడుకున్నారు? ఆశ్చర్యపోయింది సునీత. "అయినా ఇప్పుడు తొందరేం వచ్చింది, తను ఇంటికొచ్చి నప్పుడు అడుగుతాను లెండి. దాని దృష్టిలో ఎవరయినా ఉన్నా రా, అసలు దాని ఆలోచనలేమిటి అని"మాట తప్పించడానికి ప్రయత్నించింది సునీత. భగవంతుడా ఇంకో క్రొత్త సమస్య వద్దు ఇప్పుడు.

ఈమధ్యనే సంతోష్ గాడితో కాలేజీ గురించి యుద్ధం చేసి అలిసిపోయారు తనూ, భర్తా. వాడు హైస్కూల్ తో చదువు చాలించి మ్యూజిక్ బాండ్ పెట్టుకుంటానని, చదువు వేస్ట్ అని వాదించి తమ ఇద్దరికీ ఎంతో మనస్తాపం కలిగించాడు! పిల్లల కోసమే వారి భవిష్యత్ కోసమే తమ జీవితం అని బ్రతికే ప్రతి ఇండి యన్ కుటుంబం లాగే తామూ బ్రతికేసారు ఇన్నాళ్లూ. ఇలాటి తుఫాన్లు వస్తాయని ఎప్పుడూ అనుకోలేదు కదా.

పరిసరాలు, సామాజిక పరిస్థితులూ మారగానే దృక్పధా లు, అభిలాషలు మార్చుకోవాల్సివస్తుందని ఊహించలేదు తామిద్ద రూ. తమ ఇద్దరిలో తనే కొంచెం నయం. నారాయణరావు మాత్రం దెబ్బ తినేసాడు. అతనికి క్రమబద్ధమైన జీవితం, తన చదువు, సర్జరీ, టైమ్ చేసుకుని జిమ్ కి వారానికి ముడుసార్లయినా వెళ్లి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడం తప్ప, వేరే విషయాల్లోకి వెళ్ళే ఇంటరెస్టు లేదు, పాపం వ్యవధి కూడా లేదు. అలాగని పిల్లల విష యంలో ఏమాత్రమూ అశ్రద్ధ లేదు. చిన్నప్పుడు శ్వేత ఏ.పి. మాథ్ తీసుకుని అవస్థ పడుతుంటే, ఎంతో ఓపికగా ప్రతి లెక్కా విడ మరిచి చెప్పేవాడు. శ్వేతతో గడిపినంత టైము సంతోష్ తో గడప లేకపోయాడు, నిజమే. అప్పటికే అతను చీఫ్ ఆఫ్  సర్జరీ అవడం తో, అస్సలు టైమ్ ఉండేది కాదు. అందుకని, తన కెరీర్ లో తను వెనక సీట్ తీసుకుని, కేవలం తనపని కానిచ్చుకుని బయట పడేది.

తాము ఆశించినట్లే శ్వేత ఏ సమస్యా రానివ్వకుండా దగ్గరలోనే ఉన్న మంచి యూనివర్సిటీ లో అండర్ గ్రాడ్ ముగించి, సైకాలజీ మేజర్ తీసుకుని పక్క స్టేట్ కి వెళ్ళింది. వీడు చదువులో నే కాక స్పోర్ట్స్ లో కూడా బాగా రాణిస్తున్నాడని తామిద్దరూ సంతో షించారు. మ్యూజిక్ చాలా ఇష్టమంటే, నలుగురు పిల్లలు కలిసి ఒక బాండ్ పెట్టుకున్నారు. పిల్లలు హైస్కూల్ కి వచ్చేదాకా తాము ప్రతి రెండు సంవత్సరాలకి ఇండియా వెళ్ళి బంధువులందర్నీచూసి

# SUMA FOODS

**Teluguvaari Abhimaana Ruchi**

Quality, Taste and Service





Ganesh Murti

Snacks & Sweets by mail
For all your festival needs
Bobbatlu, Khaja, Kajjikaya
Mixture, Burelu and more

We ship anywhere in the world

Fine Indian catering (Veg/Non-veg)
Event planning & management
Welcome packs & Gift packs
On-site preparation for Weddings, Munj and other large events

1184 Cozzens Lane, North Brunswick, NJ 08902 **(732) 940-1300** **sumafoods.com**

## Asalatha "Asha" Vikuntam

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

## Abrams, Hutchinson & Associates

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

వచ్చేవారు. ఇలా సుఖపడిపోతుండగా మామగారుపోవడం, అంతకు ముందు మరిది మాధవ చదువు అయిపోయి, బిజినెస్ పెట్టుకుంటానంటే, ఉన్న కొంచెం పొలం అమ్మేసి పెట్టుబడి పెట్టడం, చక్కటి సంస్కారం ఉన్న పిల్ల దొరకడం, సుధని పెళ్లి చేసుకోవడం, వాళ్ళకి ఇద్దరి అమ్మాయిలు కలగడం అంతా కాలక్రమేణా జరిగిపోయాయి.

అత్తగారు తమ దగ్గరికి రావడం కూడా తామిద్దరూ ఎంతో సంతోషంగా స్వీకరించారు. క్రమంగా పెద్దవాళ్ళు, ఒక జీవన విధానానికి అలవాటు పడ్డవాళ్ళు, అరవై-డెబ్బై ఏళ్ళు స్వతంత్రంగా బ్రతికిన వాళ్ళు, ఇంకో దేశంలో, ఎంత సొంత కొడుకైనా కోడలి అధ్వర్యంలో ఉండడం ఎంత కష్టమో, పైకి కనబడని వ్యధలు ఎన్ని ఉంటాయో సునీతకి తెలిసి వస్తోంది. ముఖ్యంగా రెండు తరాల మధ్య మనది "మద్దెల" జీవితం అన్న స్నేహితురాలి మాట ఎంత నిజం కదూ!

ఇలా ఆలోచనాస్రవంతిలో కొట్టుకుపోతున్న సునీత యాంత్రికంగా కూర, పప్పు చేసేసి, చపాతీ పిండి కలుపుతూ తల ఎత్తేసరికి అత్తగారు తననే పరీక్షగా చూడడం గమనించింది.

"ఏమ్మా, నాతో కూడా చెప్పలేని సమస్యా, అంత మధన పడుతున్నావు? సంతు గాడు మళ్లీ ఏమన్నా అఘాయిత్యం చేస్తున్నాడా?" ఆవిడ అలా సూటిగా అడిగేసరికి గతుక్కుమంది సునీత. బాబోయ్ ఈవిడ ఆవులిస్తే పేగులు లెక్క పెట్టేంత తెలివయిన వారు.

"ఏం లేదు అత్తయ్యా, కొత్తేముంది? వాడికి పెద్దగా ఇంటరెస్టు లేకపోయినా మాకోసం కాలేజీలో చేరాడు. సరిగా ఉంటాడా అని బెంగ. డానికి తోడు మొన్న సుధ ఇండియా నుంచి ఫోన్ చేసింది. పెద్దది సుమ చదువు మీద శ్రద్ధ చూపడంలేదు, మామాట వినడం లేదు, నువ్వు, బావగారు అయితే దాన్ని కాస్త అదుపులో పెడతారేమోనని, దాన్ని నీదగ్గర ఉంచాలనుకుంటున్నాము, నేనూ మీ మరిదిగారు. ఏమంటావు? స్టూడెంట్ వీసా మీద రప్పించగలవా?"అని. నాకేం తోచటం లేదు. మీ అబ్బాయితో చెప్తే, "నువ్వు డీటైల్స్ కనుక్కో, వీలుంటే చూద్దాం. మనం కాదు అంటే మరి వాళ్ళు ఏమనుకుంటారో, ఉన్నది ఒక్కతమ్ముడు నాకు, వాడితో చెడగొట్టుకోవడం నాకు ఇష్టం లేదు. అమ్మ కూడా మన దగ్గరే ఉందని, ఉండనని వచ్చేసిందని వాళ్ళకి కొంచెం బాధగా ఉండచ్చు కదా"అన్నారు.

"మరి అక్కడే సరిగా చదవని పిల్ల ఇక్కడకొచ్చి ఏం చదువుతుందిట! అయినా నీది అబ్బాయిది తీరుబడిలేని ఉద్యోగాలాయే, ఇప్పుడింకో పిల్ల బాధ్యతా తీసుకోగలరా అమ్మాయ్ ?"

ఆవిడ మాటలకి కళ్ళు చెమర్చాయి సునీతకి. నిజంగా ఎంత విశాలంగా, ప్రాక్టికల్ గా మాట్లాడుతున్నారు ఆవిడ.

"ఏమో అత్తయ్యా, జాగ్రత్తగా ఆలోచించాల్సిన విషయం కదా అంటూ ఉండగానే గరాజ్ చప్పుడయ్యింది. చకచకా మెట్లు ఎక్కి వచ్చిన నారాయణరావు ముందు తల్లిని చూడలేదు. "ఏమిటోయ్! వంటింట్లో ఘుమఘుమలు. ఇవాళ మన అదృష్టం బాగున్నట్లుందే" అంటూ సునీత భుజం చుట్టూ చేయి వేయబోయ, అప్పుడే తల్లిని చూసి ఒక్క అడుగు వెనక్కి తగ్గాడు.

"నీ కోడలు వంటింట్లో పనిచేయిస్తోందా" అన్నాడు హాస్యంగా.

"తప్పేముందిరా, నేను కూర్చుని తినడంలే! ఏదో చేతనయినది చేస్తున్నాను. అయినా ఇవాళ పెందరాళే వచ్చేశావు, ఏమిటి సంగతి?"అంది సుందరమ్మ గారు.

"మధ్యాహ్నం ఒక కేసు కాన్సిల్ అయిందమ్మా. ఇవాళ ఇంకేం పని చెయ్యబుద్ధి కాలేదు"అంటూ సునీతకేసి తిరిగి,"ఒక కప్పు మంచి చాయ్ ఇస్తావోయ్" అన్నాడు. అతను హుషారుగా ఉంటే హైదరాబాద్ భాష వచ్చేస్తుంది. తల్లి పక్కనే కుర్చీ లాక్కుని, "ఇలా లేచి తిరుగుతుంటే ఆరోగ్యం బాగుంటుంది అమ్మా. ఇవాళ రోజంతా ఏం చేసావు? నీ ఫ్రెండు జానకి ఆంటీ వచ్చారా? వాళ్ళ అబ్బాయితో చెప్పాను, వీలున్నప్పుడల్లా వాళ్ళ అమ్మగారిని దింపమని. ఆవిడ కొత్తగా వచ్చారు కదా ఇక్కడ అడ్జస్టు అవలేకుండా ఉన్నారని గొడవ పడ్తున్నాడు పాపం. మా అమ్మ సీజన్డు, ఆవిడకి హెల్ప్ చేయగలదు అని చెప్పాను."

"బాబోయ్ ఆవిడతో కొంచెం కష్టమేరా, ఆవిడ పద్ధతిలో ఇక్కడ జరగాలి అంటుంది. వీళ్ళ జీవితాల్లో మనం ఇమడాలంటే కొంచెం తగ్గాలమ్మా అంటే ఆవిడకి నచ్చలేదు. క్రమంగా ఆవిడే తెలుసుకోవాలి. అవసరం మనది అయినప్పుడు సర్దుకోవడం నేర్చుకోకపోతే ఎవరికీ శాంతి ఉండదు అని చెప్పి చూసాను. మరి

నేను ప్రవచనాలు చెప్తున్నాను అనుకుంటుందేమో. మీ సంగతి వేరు లేండి, మీ కోడలు బుద్ధిమంతురాలు అనేసింది చటుక్కున".

"ఓ, ఇంకేం ఈవిడకి ఇంకో కాంప్లిమెంట్ అన్న మాట ”భార్యకేసి కళ్ళెగరేసాడు నారాయణ. ఉన్నమాటే కదా బాబూ అన్న అత్తగారికేసి అభిమానంగా చూసింది సునీత.

పొగలు కక్కుతున్న టీ కప్పు తీసుకుంటూ నారాయణ మెల్లిగా”అమ్మా, నీతో ఒక విషయం చెప్పాలి”అన్నాడు. సడెన్ గా సీరియస్ గా మారిన అతని గొంతు విని ప్రశ్నార్థకంగా చూసింది సునీత.

"మాధవ ఫోన్ చేసాడు. నేను సర్జరీలోఉండి వెంటనే తీసుకోలేకపోయాను. ఒక గంట తర్వాత మళ్ళీ చేసాడు కొంచెం కోపంగా మాట్లాడాడు. వాడికి ప్రస్తుతం మన ఇల్లు వెసులుబాటుగా లేదుట, ఆడ పిల్లలు పెద్దవాళ్ళవుతున్నారు , ఇల్లు పాతగా వుంది, ఫ్రెండ్స్ ముందు చిన్నతనంగా ఉంది, కొత్త ఏరియాలోకి మారదా మనుకుంటున్నాము. ఉన్న ఇల్లు అమ్మెయ్యడానికి నీకు ఏమన్నా అభ్యంతరమా, అయినా నువ్వు అక్కడే సెటిల్ అయిపోయావుగా, నీకు ఇక్కడి ఇల్లు అక్కరలేదుగా”అన్నాడు. నేనేం మాట్లాడలేదు”సరేరా చూద్దాం. అయినా ఇల్లు అమ్మ పేరు మీద ఉందిగా, ఆవిడతో చెప్పాలి”అన్నాను. ఇక నీ ఇష్టం అన్నట్లుగా తల్లిని ఆవిడ ఆలోచనలకి వదిలేసి పైన తన గదిలోకి వెళ్ళిపోయాడు నారాయణ. ఈ విషయంలో తనకేమీ ప్రమేయం లేదు కాబట్టి, డైనింగ్ టేబుల్ మీద గిన్నెలూ ప్లేట్లూ సర్దేసి తనూ పై రూంలోకి వెళ్ళింది సునీత. అప్పటికే బట్టలు మార్చుకుని టీ.వీ. ఆన్ చేసుకుని స్పోర్ట్స్ చూస్తున్నాడు నారాయణ.

"ఈ కొత్త ఉప్పెన ఏమిటి? ఒకవైపు వాళ్ళ పిల్లని తెచ్చి పెంచమంటున్నారు, ఇంకోవైపు అమ్మగారు ఉండగానే ఆ ఇల్లు అమ్ముతామంటున్నారు. ప్రశాంతంగా ఒక్క వారం గూడా ఏదో ఒక సమస్య రాకుండా జరగడం లేదు కదా నిస్పృహాయంగా అంది సునీత.

"లైఫ్ ఈజ్ లైక్ దట్ నీతూ" అన్నాడతను మృదువుగా. తామిద్దరే ఉన్నప్పుడు అతను సునీతను అలాగే పిలుస్తాడు. చేతిలో మడత పెడుతున్న బట్టలు వదిలేసి సునీత అతని పక్కనే వచ్చి కూర్చుంది

"ప్లాన్డ్ పేరెంట్-హుడ్ కి హెల్ప్ చెయ్యడానికి నేను ఇవాళే సైన్ అప్ చేశాను”మెల్లిగా అంది.

టీ.వీ. వాల్యూం తగ్గించి సునీతకేసి ప్రశ్నార్థకంగా చూసా


CELEBRATING OUR 100TH ANNIVERSARY

WEIDEL REAL ESTATE

THE WAY HOME | SINCE 1915



Enhancing our clients experience through exceptional service, open communication, and expert marketing knowledge has been a Weidel tradition since 1915. I am proud to carry on this tradition by providing my clients with experience, dedication, professional knowledge and personal attention. Please contact me for all your Real Estate needs. Buying or selling a home is one of the most important decisions you make in your life. You need a knowledgeable and trustworthy Realtor for that job. You can trust me with that. I have a proven track record of helping my clients achieve their goals and can make your real estate transaction smooth, easy and stress free and a pleasant experience.

Member, National Association of Realtors.
Member, New Jersey Association of Realtors.
Member, Mercer County Association of Realtors.
Member, TREND, multiple listings

**Prema Pinninti**
*Realtor / Sales Associate*

O: 609-921-2700
C: 908-938-4971
*ppinninti@weidel.com*

**WEIDEL.COM**

At the Courtyard | 190 Nassau St | Princeton, NJ 08540

డు నారాయణ. 'నీకు టైం ఎక్కడుంటుంది సునీత, కెన్ యు మేనేజ్?

"ఐ థింక్ నో. సంతోష్ కాలేజికి వెళ్ళిందగ్గరనుంచి నాకు మనసు వెలితిగా ఉంది. ఐ నీడ్ సమ్ థింగ్ టు ఆక్యుపై మై టైమ్"

భార్యకేసి ప్రేమగా చూసాడతను. ఎప్పుడూ ఎవరికి ఎలాగ సహాయపడదామనే ఆమె తాపత్రయం. పిల్లలు స్కూల్లో సాకర్ ఆడినప్పుడు, శ్వేత బాలే కి వెళ్ళినప్పుడు, స్నాక్స్ తేవడానికి కాని, ఎవరినయినా ఇంట్లో దింపడానికి కాని సునీత రెడీ. తను ఒక బిజీ డాక్టరు అని ఒక్కసారి కూడా వంక పెట్టకుండా ఎంతో పని చేసిన సునీత ఇప్పుడు ఈ వయసులో ఇంకా ఎంత చేయగలదు?

"నీ ఇష్టం. కానీ మ్యూజిక్ పూర్తిగా మానేసావు కదా, అది తిరిగి మొదలుపెట్టకూడదూ ? నీ మనసుకీ బాగుంటుంది నా చెవులకీ ఇంపుగా ఉంటుంది" హాస్యంగా అన్నాడతను.

ఇద్దరికీ ఒక్కసారి కాలేజి రోజులు గుర్తుకొచ్చాయి ఎంత బాగుండేవి ఆ రోజులు! కాలేజి ఫంక్షన్ లో తను భానుమతి పాట సా విరహే తవదీనా అని పాడినప్పుడు, నారాయణ చటుక్కున లేచి చప్పట్లు కొడుతూ"వన్స్ మోర్"అన్నాడు. ఎంతో నిదానంగా ఉండే అతన్ని అప్పుడే మొదటిసారి గమనించింది తను. అతను తనకన్నా ఒక సంవత్సరం సీనియర్. అలాగ జరిగిన పరిచయం పెంపొంది ఇలాగ ఇప్పుడు ఇద్దరూ కలిసి జీవించే అవకాశం వచ్చింది. నిజమే, తను నోరు విప్పి హాయిగా పాడుకుని ఎన్నాళ్ళయింది! అత్తగారు, మామగారు కూడా తనని ఒప్పుకోవడానికి పాడటమొక ప్లస్ పాయింట్ కదూ.

"చూస్తాను, మంచి టీచర్ దొరకాలిగా. కాని.. నేను వాలంటీర్ గా మాత్రం చేరుతున్నాను వచ్చే నెల నుంచి. కమ్యూనిటీ లో కొంచెం గొడవగా వుంది టీన్ ప్రెగ్నన్సీస్ గురించి" తన ఉద్దేశ్యం స్పష్టంగా చెప్పింది సునీత.

మొదట్నించీ నారాయణకి సునీత లో నచ్చిన గుణమే అది. ఎక్కువ అనవసరంగా మాట్లాడదు కానీ తను నమ్మిన విషయాలు మాత్రం ఖచ్చితంగా వాదిస్తుంది, అమలు జరుపుతుంది కూడా. అసలు ఈ పిల్లకి అలసట అంటూ ఉందా అని అప్పుడప్పుడు అనుమానం వస్తుంది నారాయణకి. "సరే నీ ఇష్టం, నీ ఓపిక చూసుకో. బట్ డోంట్ ఫర్గెట్ టు రిలాక్స్"అన్నాడు అలా అంటూనే మళ్లీ టీవీలో మునిగిపోయాడు. అదే ఆశ్చర్యం అనిపిస్తుంది సునీతకి. ఎంతటి సమస్యని డిస్కస్ చేస్తున్నా క్షణంలో రిలాక్స్ అయిపోగలడు. ఇంకోగంటలో తనని రోజుల తరబడి వేధిస్తున్న సమస్యని పూర్తిగా మర్చిపోగలడు.

"అదెలా సాధ్యం?"అని ఎన్నిసార్లో అడిగింది తను. "సింపుల్, ఆ ఆలోచన అయిపోగానే జస్ట్ బ్లాంక్ యువర్ మైండ్. అప్పుడు నెక్స్ట్ ప్రాబ్లెం వచ్చాక, ఫ్రెష్ గా ఆలోచించచ్చు". అందుకే కాబోలు ఒక్కోసారి తనకి వొళ్ళు మండుతుంది కాని అతను చిద్విలాస మూర్తిగా ఎంత బాధ్యతనైనా మోసేస్తూ ఉంటాడు. పైగా యు ఆర్ టూ సెన్సిటివ్ అంటాడు అస్తమానం. అలాగ ఒక గంట గడిచిపోయింది. ఇద్దరూ క్రిందికి వచ్చి డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చు నే వేళకి సుందరమ్మ గారు కూడా మెల్లిగా భోజనం దగ్గరకు వచ్చారు.

సునీత గబగబా పుల్కావులు చేసింది. ఆవిడ రాత్రి భోజనం చెయ్యరు. చపాతీలలోకి కాకరకాయ కూర తినలేరు కాబట్టి టమాటా పప్పు ఆవిడకి వేరే చిన్న గిన్నెలో పెట్టి, ఒక గ్లాసులో మజ్జిగ పోసి ఇచ్చింది. పొద్దున్న పనికి వెళ్లేముందు కొంచెం టైమ్ ఉంటే సాలడ్ చేసి పెట్టేసింది. మొలకెత్తిన పెసలు, కారెట్ కాబట్టి సాలడ్ ఫ్రెష్ గా లేదని బాధ లేదు.

"అయితే ఏం చేద్దాం పెదబాబూ,"అందావిడ మెల్లగా.

"దేని గురించి?"అన్నాడు నారాయణ పరధ్యానంగా

"అదేరా మాధవ్ ఫోన్ గురించి"

"నీ ఇష్టమమ్మా, నేనేం చెప్పను, వాడు అడుగుతున్నది సబబు అనిపిస్తే సరే. కాకపోతే నీ అభిప్రాయం వాడితో డైరెక్టుగా చెప్పెయ్యి. మధ్యలో నేను కలగ చేసుకుంటే వాడికి నచ్చక పోవచ్చు" అన్నాడు నారాయణ.

"అయితే మాత్రం, అన్నీ వాడిష్టమేనా? ఇల్లు అమ్మేస్తే నేనెప్పుడయినా వెళ్ళాలంటే ఎక్కడుంటాను? అదీకాక ఇన్నేళ్లూ ఇంటి ఖర్చులూ, రిపేర్లు నువ్వేపెడుతున్నావుగా, మరి నీకేం ఇస్తాడుట?"

తల్లి పడుతున్న మధనకి నారాయణకి జాలి వేసింది. "ముందు భోజనం కానీ, తరువాత మాట్లాడదాంలే. రేపు నువ్వు వాడితో మాట్లాడు. వాడి అవసరం బట్టి ఆలోచిద్దాం" అప్పటికి ఆ సమస్యని అలా తేల్చేసాడతను.

# BALACHANDAR JAYARAMAN CPA LLC

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**719 Inman Avenue, Suite # 201, P.O. Box 117**
**Colonia, NJ 07067**
**www.jayaramancpa.com**

**Email: Bala@JayaramanCPA.com**
**732-943-7605 (Tel)**
**732-539-0924 (Cell)**
**732-909-7122 (eFax)**

**Member: AICPA**
**Member: NJSCPA**
**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation** **Low Cost / High Quality Service**

## Prompt & Individual Attention by a CPA

**On-Time Performance** **High Customer Satisfaction**

- *Tax Planning, Preparation and Representation*
- *Accounting and Auditing Services*
- *New Business Consultation*
- *Financial Statements: Compilations, Reviews & Audits*
- *Sales Tax and Payroll Tax Returns*
- *Financial and Compliance Services for Government Programs*

*For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits*

*CALL BALA JAYARAMAN CPA @ 732-943-7605*

"మరి వాడి కూతుర్ని తీసుకురావడం?" ఆవిడ ఇవాళ పెద్దకోడుకుని అంత సులభంగా వదలదల్చుకోలేదు. ఇలాటప్పుడే సునీత సందిగ్ధంలో పడుతుంది. తనకి అటు అత్తగారి తపనా అర్ధమవుతుంది, ఇటు భర్త పరిస్థితీ తెలుస్తుంది. మధ్యలో తనేం చెయ్యగలదు? అందుకే మౌనంగా భోజనం ముగించి, లేచింది. తనకి బాగా తెలుసు, ఇంకో అరగంటలో అత్తగారు తనని పిలుస్తారనీ, తన అభిప్రాయం అడుగుతారనీ.

"ఆ వివరాలు సునీత కనుక్కుంటుందిలే. చూద్దాం మనం ఏమన్నా చెయ్యగలమేమో, అది కూడా మన పిల్లే కదా"ఇక అక్కడితో నారాయణ సంభాషణ తుంచేసాడు.

ఇక కోడలే శరణ్యం అనుకుని సుందరమ్మ గారు కూడా చేయి కడుక్కుని వెళ్ళి తన గదిలో కుర్చీలో కూర్చుంది. ఇంకో అరగంటలో తన మందుల సంగతి చూడడానికి కోడలు ఎలాగూ వస్తుంది తననే సలహా అడుగుతాను అనుకుంది. ఆ విషయంలో మాత్రం సునీత అంటే ఆవిడకి చాలా గౌరవం. ఎక్కువ మాట్లాడదు. ప్రత్యేకంగా అడిగితే తప్ప, తనవి కాని విషయాల్లో జోక్యం కల్పించుకోదు. కానీ, ఇది కుటుంబం అందరికీ సంబంధించిన విషయం. ఒక ఆడ పిల్లని తెచ్చిపెట్టుకోవడం మాటలా? నారాయణ కూడా లేచి బల్ల మీద గిన్నెలు సునీత సర్దుతుంటే, చకచకా డిష్-వాషర్ లో పెట్టేసి, మిగిలినవి కడిగేసాడు. టేబుల్ తుడిచాక, "మనిద్దరం కొంచెం వాక్ కి వెళ్దాం ఓపిక ఉందా?" అని అడిగాడు.

"షూర్, అత్తయ్యకి మందులు ఇచ్చేసి వస్తాను. లెట్ మి చేంజ్" అంటూనే అత్తగారి గదిలోకి వెళ్ళి మందులు ఇచ్చేసి, ఆవిడ ఏదో చెప్పబోతుంటే "మనం రేపు మాట్లాడుకుందాం అత్తయ్యా. నేనూ తనూ వాక్ కి వెళ్తున్నాం"అంది. ఇంక ఆవిడ ఏం మాట్లాడకుండా ఆవిడ గదిలో ఉన్న టీవీ లో తెలుగు చానెల్ పెట్టేసుకున్నారు.

"హమ్మయ్య ఈ పూటకి ఇంక ఇండియా డిస్కషన్ నుంచి నేను సేఫ్" అనుకుంది సునీత. పది నిముషాల్లో బట్టలు మార్చుకుని స్నీకర్లు వేసుకుని,"పదండి"అంది నారాయణతో. ఇద్దరూ కలిసి అలాగ డెవలపమెంట్ లో నడుస్తుంటే మనసుకు ఎంతో బాగుంటుంది సునీతకి. తనకి చిన్నప్పుడు తన తండ్రితో నడుస్తూ మాట్లాడుకోవడం అలవాటు. పెళ్ళయ్యాక నారాయణ వాక్ కి వెళ్దా


Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

www.livingstonpediatrics.com

**New Patients Welcome!**

**We handle the health care needs of infants, children and adolescents.**

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

మా అంటే ఎంత సంతోషం వేసిందని! తమ ఇద్దరికీ కూడా ఏ సమస్య వచ్చినా ఇంట్లో కన్నా అలా బయట నడుస్తూ మాట్లాడు కోవడం అలవాటు. అయితే ఇవాళ తను ఏదో చెప్పబోతుంటే తన చెయ్యి పట్టుకుని "నీతూ ప్లీజ్, నో డిస్కషన్ ఆఫ్ ఎనీ ప్రాబ్లెమ్స్. జస్ట్ హా యిగా కాసేపు నడుద్దాం". ఒక్క క్షణం భర్తకేసి చూసి "సరే లెట్ అజ్ హావ్ ఏ పీస్ ఫుల్ ఈవెనింగ్" అంది.

ఇద్దరూ ఒక అరగంట అలా తిరిగి వచ్చారు. ఇల్లు ఇంకో పదిఅడుగులు ఉందనగా నారాయణ,"నీతూ, ఐ వాంట్ యు హియర్ ఇట్ ఫ్రమ్ మీ. నేను చీఫ్ ఆఫ్ సర్జరీగా రిజైన్ చేశాను. ఐ డోంట్ కేర్ ఫర్ అడ్మినిస్ట్రేటివ్ వర్క్. అనవసరమైన గొడవలతో అటు పేషంట్లకి, ఇటు ఇంటికి పనికిరాని టైమ్ వేస్ట్".

"అతని మనస్తత్వం క్షుణ్ణంగా తెలిసిన సునీత, మృదువుగా అతని చెయ్యి నొక్కి వదిలేసింది"మంచి పని చేసారు"అంది మెల్లిగా. "మన సంతోష్ సరి అయిన తోవలో పడేదాకా, వియ్ బోత్ నీడ్ ఈచ్ అదర్" అంది. నారాయణ వెంటనే"ఎనీ థింగ్ ఐ నీడ్ టు నో?"అన్నాడు.

"ప్రత్యేకంగా ఏమీ లేదు కాని మనం ఇద్దరం కలిసి ఆలోచిస్తే బావుంటుందని నా ఉద్దేశ్యం. మీరు చీఫ్ అయినప్పటినుంచి మనకి టైమ్ చాలా తక్కువ అయిపోయింది కదా, అందుకని అంటున్నాను."అలా ఒక్క మాట పరుషంగా అనకుండా, ఇంట్లో సమస్యలకి సరి అయిన పరిష్కారం ఉందా, ఉంటే చూపించు భగ వంతుడా అనుకుంటూ, ఇంట్లోకి అడుగు పెట్టింది డా. సునీతారావ్.

"రేపు అనేది ఇంకో రోజు. ఇవాళ ఇలాగ గడిచినందుకు సంతోషించమ"ని పదేపదే చెప్పే యోగా టీచర్ మాటలు మననం చేసుకుంటూ ముందడుగు వేసే సునీతలకు, అమెరికా వచ్చి, రెండు సంస్కృతుల మధ్య నిలదొక్కుకుని, రెండు తరాలని సమన్వయం చేసుకునే తోటి మహిళలకు ఇది అంకితం.

## బాబోయ్ పులిహోర!

శ్రీమతి భావరాజు భారతి

ఇది నేనన్న మాట కాదుసుమండీ! పాతికేళ్ళ క్రితం మాఇంటికి వచ్చిన అతిథి అన్నమాట. ఈ అతిథి ఎవరో కాదు '80, '90 సంవత్సరాలలో మన తెలుగు కళా సమితి అధ్వర్యంలో అమెరికా దేశ పర్యటనలో ప్రదర్సనలిచ్చిన గ్రూప్ లో ఒకరు (శ్రీనివాస్ అందాం) అన్న మాట. అప్పట్లో 'తెలుగు కళా సమితి' ఆధ్వర్యంలో ఇండియా నుంచి వచ్చిన గ్రూప్స్ అమెరికాలో పలుచోట్ల ప్రదర్సనలు ఇచ్చేవారు. ఆరోజుల్లో, సహాయం అనండి, ఖర్చు తగ్గించడం కోసం అనండి, ఆత్మీయత అనండి, మేమంతా ఇండియానుంచి వచ్చిన 'తెలుగు కళా సమితి' అతిథులకి మా ఇళ్ళల్లో ఉంచుకుని ఆతిథ్యం ఇచ్చేవాళ్ళం. సాధారణంగా ఇలా వచ్చిన గ్రూప్ శుక్రవారం వచ్చి, శుక్ర, శని, ఆదివారాలలో ప్రోగ్రామ్స్ ముగించుకొని సోమవారం మరొక వూరు, మరొక ఇల్లు, మరొక కుటుంబంతో వారం గడిపి ఇంకో గమ్యం చేరేవారు. సుమారు రెండు నెలలపాటు ఈ విధంగా గడిపి తిరిగి న్యూజెర్సి చేరుకొని ఇండియా తిరిగి వెళ్ళడం అప్పటి పద్ధతి. అసలు మాట- నాకు పులిహోరంటే మహా ఇష్టం. చిన్నప్పుడు పండగ వచ్చినప్పుడే అమ్మ పులిహోర చేసేది. అంటే, సంవత్సరానికి ఏడెనిమిది సార్లో నన్నమాట. నేను పెరిగింది బొంబాయిలో. పులిహోర నిజానికి దక్షిణ భారతీయుల ప్రత్యేకమైన వంటకం. నాలుగు రాష్ట్రాలలోకి, తెలుగు వారి పులిహోరే అత్యంత రుచికరంగా ఉంటుందని నాకు ఇప్పటికీ అనిపిస్తుంది. లేత కరివే పాకు ఘుమ ఘుమ, ఘాటైన ఇంగువ పోపు పైన అప్పుడప్పుడు అమ్మ నువ్వుల పొడి కూడా వేసి కలిపిన పులిహోర కోసం ప్రతి పండగకి ఎదురుచూసేదాన్ని. ఇంతకీ "పులిహోర – దాని చరిత్ర" లో పడి అసలు విషయాన్ని మర్చిపోయాను. అదే ... "బాబోయ్ పులిహోర" గురించి.

శ్రీనివాస్ రెండు నెలలు దేశమంతా తిరిగి, మా ఇంటికి వచ్చాక అతను నాతో చెప్పిన మొదటి వాక్యం, "అక్కయ్యగారూ, మీరేమి అనుకోకండి నేనిలా చెప్తున్నందుకు. మీరు ఏమి వండినా నాకిష్టమే కానీ 'బాబోయ్, పులిహోర' మాత్రం వద్దమ్మా. ఎవరింటికి వెళ్ళినా అన్నం, ప్రక్కనే పులిహోర, బీన్స్ కూర కనబడేవి." అన్నారు. ప్రస్తుతం నేను చెప్పేది పులిహోర గురించి. బీన్స్ కూర గురించి మరో సారి మాట్లాడుకుందాం. మొదట్లో ఆతిథ్య మిచ్చిన స్నేహితులు, బంధువులు తమ మీద చూపే గౌరవంతో కష్టపడి



For the if in life®
Employee Benefit Plans
Executive Benefit Plans
Pension & Profit Sharing Plans
401(k), 403(b), SEP, 412(i) Plans
Health Insurance
Business Buy Sell Insurance
Commercial Insurance
Life Insurance
Long-Term Care Insurance
Disability Income Insurance
IRA, Roth IRA & Annuities
Retirement Planning
Estate Conservation Strategies
Auto and Home Insurance
MetLife®
One Blue Hill Plaza, 2nd Floor
P.O Box 1666, Pearl River, NY 10965
www.joseph.metlife.com
Tel. : 845-620-3115
Cell. : 845-323-3666
Get a Quote FREE
George Joseph
Financial Services Representative
Investment Adviser Representative
e-mail: gjoseph@metlife.com
CA Lic.# OE85378
Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.
Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4175.
Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home Insurance offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.
L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]

పులిహోర చేస్తున్నారనిపించేదిట శ్రీనివాస్ కి. కానీ ఆ రెండు నెలల్లో ఆతిథ్యమిచ్చిన ప్రతి ఇంటి భోజనాలలో పులిహోర తిన్నారుట. ఈ రెండు నెలలలో శ్రీనివాస్ కే కాదు, గ్రూప్ లో అందరకు అర్ధంకానిదేమంటే, 'అమెరికాలో అందరికి పులిహోరంటే అంత ఇష్టమా లేక చెయ్యడం కష్టమైనా మా కోసం 'స్పెషల్' గా చేసి వడ్డిస్తున్నారా? ఈ రెండూ కాక పులిహోర చెయ్యడం ఎంత సులభమంటే, ఎవరన్నా వస్తున్నారంటే ఇట్టే చేసి గర్వ పడుతుంటారా అమెరి కాలో తెలుగువారు', అని. అయితే శ్రీనివాస్ బృందానికి కొంత పర్యటన తరువాత తెలిసిన విషయమేమంటే, వారం రోజులు ఆదరిస్తున్న ప్రతి అమెరి కా ఇంట్లో ఆదంపతులిద్దరూ ఉద్యోగాలు, ఇల్లు, పిల్లల బాధ్యతలుం డగా, ఇల్లా వారంరోజులు కష్టమైనా ఆతిధ్య మివ్వడం. ఆ ఔదా ర్యానికి ఒక ప్రక్క మెచ్చుకుంటూనే శ్రీనివాస్ కి ఒక ప్రశ్నకి మాత్రం సమా ధానం తెలియలేదు. అదే పులిహోర గురించి! (ఈపాటికి తెలి సిందనే అనుకుందాం. ఇది చదివిన తరువాతయినా తెలుస్తుంది లెండి.)

ఏ దేశమేగినా, ఎందుకాలిడినా పులిహోర నచ్చని తెలుగు వారు లేరనడంలో అతిశయోక్తి లేదనుకుంటా. అసలు విషయం అతిథులోచ్చే ముందురోజు పెద్ద గిన్నెడు పులిహోర చేస్తే, రుచైన వంటకమే కాక, ఫ్రిజ్‌లో కొన్నాళ్ళు పాడవని వంటకం రెడీగా ఉం టుందని ఆ అమెరికా ఇల్లాలి ఆశయం. పెద్ద గిన్నె నుంచి కొంచెం గా ఆరోజు భోజనానికి కావలసినంత మాత్రమే తీస్తూ, మైక్రోవేవ్ లో వేడిపెట్టూ అతిథులున్ననాళ్ళు గడిపేస్తున్నాం అనుకున్నారే కానీ, ఆ ముందు వూర్లో అప్పుడే ఒక వారంగా ఈ బృందం పులిహోరే తిన్నారని తెలియదే! (ఇప్పుడు తెలుస్తుంది లెండి!) అదే విధంగా శ్రీనివాస్ బృందం వెళ్ళిన ప్రతి ఇంటిఇల్లాలూ పులిహోరతో ఆహ్వా నం, పులిహోరతోనే వీడ్కోలు. దానితో రెండు నెలల అమెరికా అనుభవాలతో బాటు కొన్ని 'కిలోల' పులిహోర తిన్నామన్నారు శ్రీనివాస్. అందుకే కాబోలు "బాబోయ్ పులిహోర మాత్రం వద్దమ్మా" అన్న ఆకలి (లేని) కేక. ఏది ఏమైనా అమెరికా తెలుగువారికి పులి హోర, దద్దో జనం, బీన్స్ కూర లేని "భోజన"కార్యక్రమాలు లేవని అని శ్రీనివాస్ అనేంత వరకు నేను అంతగా ఆలోచించలేదు. పదేళ్ళక్రితం ఇండియా నుంచి అమెరికా వచ్చిన నా స్నేహితురాలు పద్మ అన్న మాటలని తలుచుకుంటే, ఇప్పుడూ పులిహోరకి ప్రాముఖ్యత తగ్గకపోగా ఎక్కువయిందనే చెప్పాలి. తెలు గువారే కాక, భారతీయులు అందరు ఈ వంటకాన్ని అతి సులభం గా చేసి "శభాష్" అనిపించుకుంటున్నారంటే అతిశయోక్తికాదు. రహస్యమేమంటే, ఈరోజుల్లో ' పులిహోర మిక్స్' దొరకని ఇండియన్ దుకాణం లేదు ఈ అమెరికాలో అంటే ఆశ్చర్యం లేదు. 'పులిహోర మిక్స్' అంటే, అన్నం తప్ప పులిహోరలో మా అమ్మ, అమ్మమ్మ వాడిన పోపు సామగ్రి, చింతపండు, ఉప్పు, పసుపులతో బాటు, వేరుశనగలు, జీడిపప్పులతో కళ్ళకి ఇంపుగా, నోరూరించే విధంగా పాకెట్టులో అమ్మే వస్తువన్నమాట. ఆ పాకెట్ కొని, చక్కగా మల్లెపువ్వుల్లాంటి అన్నం తయారవగానే 'పులిహోర మిక్స్' పొడి జల్లేసి ఇట్టే తయారు చేస్తున్నారు. నేనదేమంటే, ఇల్లాంటి సులభ మార్గాలుంటే తరతరాలుగా వస్తున్న పులిహోర ప్రాముఖ్యత ఎక్కువ వుతుందే కానీ తరగదని నా గట్టి నమ్మకం. ఇళ్లలోనే కాక, గుళ్ళలో పులిహోర ప్రసాదం, ఇళ్ళల్లో పూజలకి, పార్టీలకి పు లిహోర, ఉత్తరాది, దక్షిణాది భారతీయ రెస్టారెంట్లలో, బఫేలలో పులిహోర (టామరిన్డ్ రైస్), కచేరీల మొదలు నాట్యప్రదర్సనలే కాక ప్రతి ప్రోగ్రాంలో పులిహోర, పుట్టిన రోజు వేడుకలతో మొదలు పెళ్లిళ్ళ వరకూ, చేసే పద్ధతులు మారినా పులిహోర ప్రాముఖ్యత మాత్రం ఎక్కువవుతూనే వుంది.

నా ఇండియా స్నేహితురాలు పద్మతో ఈ మధ్య మాట్లా డితే తెలుసినదేమంటే, అమెరికా నించి ఇండియా వెళ్ళగానే తను కూడా ' పులిహోర మిక్స్' కి మారిపోయిందట.

నలుగురు కలసినప్పుడు, భోజనంలో పులిహోర చూడగా నే ఏ "మార్కు-మిక్స్" వాడారోనన్న చర్చ వినబడుతూనే వుం టుంది. నేను మాత్రం, మా అమ్మ, అమ్మమ్మ నేర్పిన పద్ధతిలోనే ఈనాటికీ పండగలకి పులిహోర చేస్తూనే వున్నానని గర్వంగా చెపు తున్నాను. అదేమిటో, పులిహోర చేసినప్పుడల్లా శ్రీనివాస్ నావెనకే నుంచుని పాతికేళ్ళ క్రితం అన్నట్టే "బాబోయ్!మళ్లీ పులిహోరా?" అని హెచ్చరిస్తున్నారనిపిస్తుంది. **...తెలుగు వారి పులిహోరకీ జై!**

## శ్రీమతి చల్లా సత్యవతి



సంగీత సాహిత్యాలని సమానంగా ఆదరించి, అధ్యయనం చేసిన చల్లా సత్యవతిగారు తెలుగు జ్యోతి రచయిత్రుల్లో ఒకరు. ఆమె స్వయంగా గాయని. వీణ వాయించడంలో ప్రవేశం వున్న శ్రీమతి సత్యవతి గారు అనేక పాటలు వ్రాసారు. గత వారం జరిగిన ఉగాది కార్యక్రమలో కూడా వారు వ్రాసిన పాటను, ఆమె కుమార్తె, తెలుగు కళా సమితి కార్యకర్త, మన కందరికీ చిర పరచితురాలైన శ్రీమతి గిరిజ కొల్లూరి గారు ఆలపించారు. ముప్పై ఏళ్ల క్రితం తన భర్తతో అమెరికా వచ్చిన శ్రీమతి సత్యవతి గారు, పదమూడు సంవత్సరాల ప్రాయంలో కాకినాడ వాస్తవ్యులు శ్రీ చల్లా సీతారామ చంద్రం గారిని వివాహమాడి, డెబ్బై వసంతాల వైవాహిక జీవితాన్ని గడిపారు. ఆమె తన మ్యూజిక్ కంపోజిషన్ లతో "శారదారాధన" అనే పుస్తకం ప్రచురించారు. ఆమె సంపుటీకరించిన 5 కీర్తనలు న్యుజెర్సీలో సంగీత విద్యార్థులకు నేర్పబడుతున్నాయి. అంతే కాక తెలుగుజ్యోతిలో "చంద్రహారం", "ఉగాది కానుక", "ఆనంద దీపావళి" వంటి అనేక కథలు వ్యాసాలు ప్రచురించారు. బహుముఖ ప్రజ్ఞావంతురలయిన శ్రీమతి చల్లా సత్యవతి గారు మార్చ్ 21, 2016 న స్వర్గస్తులయ్యారు. పూర్తి జీవితాన్ని గడిపిన ఆమెకు ఆరుగురు సంతానం, తొమ్మిదిమంది మనుమలు మరియు ఒక మునిమనవడు వున్నారు. శ్రీమతి చల్లా సత్యవతి గారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, తెలుగు కళా సమితి జీవిత సభ్యులయిన శ్రీమతి కొల్లూరి గిరిజ,& శ్రీ కొల్లూరి రామ్ గారికి తెలుగుజ్యోతి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తోంది.

## సంస్మృతి

బ్రహ్మశ్రీ కాశీనాధుని మహేశ్వర ప్రసాదః

యా గౌరీతి జనా: మంత్వా సాదరేణ ప్రశంసంతి
కీర్తిశేషా బభూవాసా సత్యవతీ శివాంగతా
ఆత్మన: శాంతిరస్త్వితి చల్లాన్వయ కుటుంబినీ
విహాయ స్వజనం చ సా జగాం పరమం పదం
నిత్య మంగళ మాంగల్య భర్తృత్రాణ పరాయణా
కృతకృత్యా మహాసాధ్వీ సుసంగీత కళానిధీ
పతిచరణసరోజ నిత్యసేవా సమాసక్తా
మాతానుకంపా నిధీ చ భక్తినిష్ట సమాన్వితా
కైలాసం సంప్రయాతా సా మన్మధే నామ వత్సరే
శిశిరే ఫాల్గుణే మాసే ఉత్తరేచాయనే శుభే
పౌర్ణమీ పూర్వ ఫల్గుణ్యాం చ సోమవాసరే మాతా
సత్యవతీ పుణ్యవతీ పుణ్యలోకం సమాశ్రితా
ఆయు: వృత్తిం చ విత్తం చ విద్యా నిధనమేవ చ
పంచైతాని సృజ్యంతేగర్భస్తస్యైవ దేహిన:
వాయురనిలమమృతమథేదం భస్మాంతం శరీరం
ఓం క్రతో స్మర క్రతం స్మర క్రతో స్మర క్రతం స్మర
అగ్నేనయ సుపథా రాయే అస్మాన్ విశ్వాని దేవ వయునాని
విద్వాన్
యుయోధ్యస్మజ్జుహురాణమేనో భూయిష్టాం తే నమఉక్తిం
విధేమ

(శ్రీమతి చల్లా సత్యవతి గారి సంస్మరణార్ధం)

(శ్రీమతి చల్లా సత్యవతి గారి గౌరవార్థం ఆమె గతంలో ప్రముఖ కళా కారిణి శ్రీమతి టంగుటూరి సూర్యకుమారి గారిపై తెలుగు జ్యోతికి వ్రాసిన వ్యాసం పునః ప్రచురిస్తున్నాము. – సంపాదకుడు)


kucheri
Your Home for Local Events

This service is absolutely free!!!

Single site to Post & get information on local musical events in US, Canada & India.

- Organizers – Publish your events and get visibility. Registration & login required
- Music Lovers – Attend and enjoy the music. No login or registration required.
- Artists – Engage & Plan

http://www.kucheri.com/

## అపూర్వ కళాకారిణి – సూర్యకుమారి

కీ. శే. చల్లా సత్యవతి, Matawan, NJ

1947 ఆగస్టు పదిహేనవ తేదీ మన భారత దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో వ్రాయబడిన పర్వదినం కదా! దాస్య శృంఖాల లోనున్న భరతమాత స్వేచ్ఛను పొందిన పండుగదినం.ఆ ముందు రోజు పధ్నాలుగో తేదీన మన దేశంలోని ప్రతి పట్టణం పల్లె అమితా నందంతో నిండి పోయింది. వీధులన్నీ రంగు రంగుల దీపాలతో అలంకరింపబడ్డాయి. జనులు తండోపతండాలుగా జేరి పరస్పరం అభినందించుకున్నారు. కవులు స్వతంత్ర్య భారతికి స్వాగతాలు పలుకుతూ దేశభక్తి గీతాలు రచించారు. గాయకులు, గాయనీమ ణులు ఎలుగెత్తి దేశమాతను కీర్తిస్తూ ఎన్నో పాటలు పాడుకన్నారు.

ఆ ప్రజా సంరంభంలో "మాదీ స్వతంత్ర దేశం, మాదీ స్వతంత్ర జాతీ", "ఉదయమ్మాయను స్వేచ్ఛాభారత","మ్రోయింపు నగారా" అంటూ ప్రజలను ఉత్సేహాపరుస్తూ ఖంగుమనే గొంతుతో పాటలు వినిపించాయి.

ఆ గాయని ఎవరో కాదు "టంగుటూరి సూర్యకుమారి". ఆ కళాసుందరిని, గాన కోకిలను ఈ రోజు మనం జ్ఞాపకం చేసుకొని నివాళులర్పిద్దాము. ఆమె అపురూపమైన దేశభక్తి గీతాలు, భావ గీతాలు ఎన్నో గానం చేసారు.

"పోరుబందరు కోమటింట పుట్టినాడోయ్", "ఓ మహాత్మా ఓ మహర్షీ" అంటూ జాతిపిత గాంధీ మహాత్ముని కీర్తిస్తూ పాడేరు. గురజాడ అప్పారావుగారు రచించిన "దేశమును ప్రేమించుమ న్నా", కృష్ణశాస్త్రిగారి భావగీతాలు, "శతపత్ర సుందరీ, హే భారత జననీ, ఎత్తవోయ్ నీ జెండా", శ్రీశ్రీ రచించిన గీతాలు ఎన్నో సూర్య కుమారి గొంతులో అమరత్వాన్ని పొందాయి. ఈ పాటలన్నీ ఆ తరం యువత ఎంతో ఆసక్తితో నేర్చుకుని పాడేవారు. ఆమె గానం చేసిన పాటలను సమీకరించి H.M.V. గ్రామఫోను కంపెనీ వారు "Golden Cover of Suryakumari" అనే పేరుతో వెలువరించడం వలన నేడు మనం వినగల్గుతున్నాం. దేశభక్తికి, త్యాగశీలతకు ప్రసిద్ధి పొందిన టంగుటూరి వారి కుటుంబంలో జన్మించిన ఈమెకు సహజంగా ఆ సుగుణాలు లభించాయి. మంచి రూపలావణ్యం, కోకిల కంఠం భగవంతుడు ప్రసాదించాడు. భారతదేశ విముక్తి పోరాటంలో ఎందరో మహనీయులు కష్టనష్టాలను అనుభవించారు. ఆ ఉద్యమంలో శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు ప్రముఖు లు. బారిష్టరుగా సంపాదించిన ధనం, తన శక్తి సామర్ధ్యాలు అన్నీ దేశమాత విముక్తికై వినియోగించిన త్యాగశీలి. ఎన్నోసార్లు జైలు జీవితం గడిపారు. వారి దేశభక్తి, పట్టుదలలను ప్రశంసిస్తూ ప్రజలు ఆయనను "ఆంధ్రకేసరి" అని పిలిచేవారు. "స్వరాజ్య" అనే పత్రిక స్థాపించి అందులో అప్పటి రాజకీయాలను నిర్మొహమాటంగా విమ ర్శించేవారు. రాజకీయ ప్రముఖుల వ్యాసాలు అందులో ప్రచురింప బడేవి. ఆ ప్రకాశం పంతులుగారి తమ్ముడు శ్రీరాములుగారి కుమా ర్తె మన కళాసుందరి సూర్యకుమారి. ఈమె చదువులోను, ఇతర కళలలోనూ కూడా ఎంతో ఆసక్తి, ప్రావీణ్యత చూపేవారు. పది సంవత్సరాల వయసులోనే పెద తండ్రిగారైన ప్రకాశం పంతులి గారితో సభలకు వెళ్లి ప్రార్ధనా గీతాలు పాడేవారు.

సూర్యకుమారి చిన్న వయసులోనే ఆకాలంలో గుర్తింపు గల "సీనియర్ కేంబ్రిడ్జి" పరీక్షలో ప్రధమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. ఆ పరీక్ష ఇప్పటి "మాస్టర్స్ డిగ్రీ" తో సమానమని అంటారు.

సూర్యకుమారి స్ఫురద్రూపి. పసిమి చాయతో చక్కని అంగ సౌష్టవంతో సామాన్య బాలికలకన్న కొంచెం పొడవుగా చాలా ఆకర్ష ణీనీయంగా వుండేవారు. ఒక ప్రసిద్ధ సంస్థ ఫండ్ రైజింగ్ కోసం నిర్వహించిన బ్యూటీ కంటెస్టులో ఈమె "మిస్ మదరాసు" గా ఎన్నిక అయ్యారు. ఆ రోజుల్లో సినిమాలలో నేపధ్యసంగీతం లేదు. సూర్యకుమారి అందం, కోకిల కంఠం గుర్తించి సినిమావారు ఆ రంగంలోకి ఆహ్వానించారు. సంప్రదాయ కుటుంబీకులైన ఆమె తల్లిదండ్రులు వెంటనే అనుమతించలేదు. కాని తర్వాత ఆమె కొన్ని సినిమాలలో నటించడం జరిగింది. పదమూడు సంవత్సరాల వయసులో "కృష్ణప్రేమ, రైతుబిడ్డ" లలో నటించారు. తర్వాత ఇరవై దాకా తెలుగు, తమిళం, హిందీ చిత్రాలలో ఆమె కనిపించారు. ఉత్తమ దర్శకులయిన నాగయ్యగారి పోతన సినిమాలో ఈమె సరస్వతీదేవిగా కనిపించగా ఆమె అభిమానులు సాక్షాత్తూ సర స్వతి ప్రత్యక్షమైనంత ఆనందించారు.కాని ఆమె సినిమాతారగా అంతగా ప్రతిష్ఠను పొందలేదు. మధురగాయనిగా అందరి హృద యాలలోను నిలిచిపోయారు. ఇండియన్ ఫిలిం డెలిగేషన్ కోసం

భారతీయ నటులకు "హాలీవుడ్" సందర్శించే అవకాశం వచ్చిన పుడు సూర్యకుమారి వ్యక్తిత్వం,చక్కటి ఇంగ్లీషు ఉచ్చారణ గుర్తించి ఆమెను తమ బృందంలో జేర్చుకున్నారు. అప్పటి ప్రముఖ తారా గణం "రాజకపూర్, నర్గీస్, బినారాయ్" మొదలైన వారితో ఆమెకు అమెరికా పర్యటించే అవకాశం లభించింది. హాలీవుడ్ లోని ముఖ్య కళాకారులను కలుసుకున్నారు. అంతే కాదు. అమెరికా ప్రెసిడెం ట్, ఇతర ప్రపంచ ప్రముఖ వ్యక్తులతో పరిచయాలు లభించాయి.

సూర్యకుమారికి భారతీయ కళలయందేగాక పాశ్చాత్య సంగీతం, నాటకం వంటి కళలపై కూడా అభిరుచి వుండటం వలన, వాటిని కూడా అభ్యసించాలనే కోరికతో ఇంగ్లండు వెళ్లారు. వారి కళలను గురించి తెల్సుకోవడమేగాక, మన సంగీతం, నృత్యం, నాటకం బ్రిటిష్ వారికి పరిచయం కూడా చేసారు. వారి ఆసక్తిని గ్రహించి మన లలిత కళలను బోధించే స్కూలు స్థాపించడం విశే షం. ఈ విధంగా ఆమె భారతీయ సంస్కృతికి రాయబారిగా రూపొందారు. క్రమంగా ఇంగ్లండులోనే స్థిరపడ్డారు. తాను శిక్షణ యిచ్చిన విద్యార్థులచే నాటికలు, నాట్య ప్రదర్శనలు ఏర్పాటు చేసి బ్రిటీషు వారి అభినందనలు పొందారు. బి.బి.సి.లో శ్రీ రవీంద్రనాథ్ టాగూరు రచించిన "చిత్రాంగద" నాటికకు ఎంతో ప్రోత్సాహం లభిం చింది. అదేవిధంగా సూర్యకుమారి సాంస్కృతిక రాయబారిగా అమె రికా కూడా వెళ్లి నాట్యప్రదర్శనలు, నాటకాలు నిర్వహించి అక్కడ అపారమైన గౌరవం, కీర్తి సంపాదించారు.

ఆమె ఆధ్వర్యంలో ప్రదర్శింపబడిన " ది కింగ్ ఆఫ్ డార్క్ చాంబర్" అనే నాటకం న్యూయార్కులో కొన్ని నెలలు విజయ వంతంగా ప్రదర్శితమయి, ప్రేక్షకుల కరతాళ ధ్వనులతో హాలు మారుమ్రోగిందట.

అక్కడి ముఖ్యపత్రికలు "భారతీయవనిత సూర్య" అపూర్వ లావణ్యాన్ని, కౌశలాన్ని గురించి ఎంతో గొప్పగా వ్రాసాయి. మన ప్రాచీన ప్రక్రియ "యోగా" ని గురించి విశదీకరించగా ఎంతోమంది బ్రిటిషు వారు అభ్యసించారు.

1972 లో హైదరాబాదులో మొదటి ప్రపంచ తెలుగు మహా సభ జరిగినపుడు ప్రార్థనా గీతాన్ని గానం చేయడం కోసం సుర్య కుమారిని ఇంగ్లండు నుండి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆమె పాడిన "మా తెలుగుతల్లికి మల్లెపూదండ" అనే గీతం సభాసదు లందర్నీ అలరించింది. ఆనాడు ఆమె అలంకరించిన మల్లెపూదండ తెలుగు తల్లి మెడలోను, తెలుగువారి హృదయాల్లో నూ పరిమళిస్తూనే వుంది. శ్రీ శంకరంబాడి సుందరాచారి విరచిత మైన ఈ అపూర్వ గీతం సూర్యకుమారి గళసీమనుండి వెడలి చిరం జీవత్వాన్ని పొందింది.

సూర్యకుమారి తన 49 ఏట బ్రిటిష్ పౌరుడు, ప్రముఖ చిత్రకా రుడు యైన "ఎల్విన్ హెరాల్డ్"ని వివాహం చేసుకొని పన్నెండు సంవత్సరాలు ఒకరికోసం ఒకరు అన్నట్లుగా ఆదర్శ దంపతులుగా జీవించారు.

ఇద్దరు కళాకారుల అనుబంధాన్ని జనులంతా ఎంతో మెచ్చు కున్నారు. ఈ దంపతులు విదేశీయులను ఎంతో ఆదరించి, ఆతిథ్యం ఇచ్చి సంతోషపెట్టేవారు. ఇంగ్లాండు రాణి "ఎలిజబెత్" వీరి ని గురించి తెలుసుకుని "బకింగ్ హామ్ పేలెస్" కు ఆహ్వానించి ఆతిథ్యం యిచ్చారు.

1985 లో హెరాల్డ్ మరణం సూర్యకుమారికి చాలా పెద్ద దెబ్బ. ఆమె, భర్తను మాత్రమే కాదు, ఒక ఆప్త మిత్రుణ్ణి, అన్ని రం గాలలోనూ అండగా నిలిచిన ప్రియ బాంధవుణ్ణి కోల్పోయారు. ఆత్మ స్థైర్యం గల ఆమె అంత పెద్ద కష్టాన్ని ఓర్చుకున్నారు. భర్తను స్మరించుకొని, హెరాల్డ్ వేసిన చిత్రాలను పలుచోట్ల ప్రదర్శింపజేసి, ప్రపంచానికి అతని గొప్పతనం తెలియజేశారు. భారతీయ కళలపై ఎనలేని అభిమానం గల ఆమె భర్త మరణానంతరం "రాయల్ ఫెస్టివల్ హాలు" లో తాను స్వయంగా నాట్య ప్రదర్శన యిచ్చి భర్త దివ్య స్మృతికి అంకితం చేసిన ఆదర్శవనిత. మానసికంగా ప్రశాంతిని పొందటానికి ఎక్కువగా 'భగవద్గీత' వంటి ఆధ్యాత్మ గ్రంధాలను ఎక్కువగా చదివేవారు. దీనజన సేవ చేసేవారు. పెద్ద వయసులో శక్తితగ్గినా హాస్పిటల్స్ కి వెళ్లి రోగులను పరామర్శించి, పాటలు కూడా పాడి, వారిని సంతోషపెట్టేవారు, అట్టి ఉదార స్వభావురాలు, పరోపకారి అయిన సూర్యకుమారి 2005 లో 70 సంవసత్సరాలు జీవించి పరమపదించారు. అన్నీ దేశాలకు చెంది న ఆమె అభిమానులు అసంఖ్యాకంగా వచ్చి ఆమె చివరి యాత్ర లో పాల్గొన్నారు. ఆమె తరచుగా గానం చేసే ప్రియమైన శ్లోకం " చిదానంద రూపో శివోహం " అనే మంత్రోచ్చారణతో ఆమెకు కన్నీటి వీడ్కోలిచ్చారు. తన చివరి కోరిక ఈ విధంగా తెలిపారు "నా భౌతిక కాయంపై పూలకు ఖర్చు పెట్టకుండా ఆ ధనాన్ని పేదలకు విని యోగిస్తే నేను సంతోషిస్తాను". దీనులపై ఆమెకున్న అభిమానం

ఎంత గొప్పదో తెలుస్తోంది. సూర్యకుమారి సన్నిహితులు, అత్యంత ఆప్తులు అయిన శ్రీ గూటాల కృష్ణమూర్తిగారు ఆమె జీవిత చరిత్రను గ్రంధరూపంగా వెలువరించారు. ఇందులో ఎందరో ఆమె హితులు, స్నేహితులు తమ తమ అభిప్రాయాలను, అనుబంధాలను వ్రాశారు. ఆమె బాల్యం, సినిమాలో ప్రవేశం, ఆమె గానం చేసిన గీతాలు, విదేశాల లో ఆమె నిర్వర్తించిన కార్యాలు ఇవన్నీ ఆ పుస్తకంలో చోటు చేసుకున్నాయి. శ్రీ కృష్ణమూర్తిగారు, ఒక ఉత్తమ కళాకారిణి బహు ముఖ ప్రజ్ఞావంతురాలైన సూర్యకుమారి జీవిత విశేషాలను ప్రపంచానికి తెలియజేసి ఎంతో ఉపకారం చేశారు. ఈనాడు ఆమెను మనసారా తలుచుకొని శ్రద్ధాంజలి ఘటిద్దాం.

ఓం తత్సత్ సర్వే జనాః సుఖినో భవంతు.

**ఆకలీ ఆనందరావూ**

కీ.శే. ముళ్ళపూడి వెంకటరమణ



విద్యుద్దీపాల క్రింద నిలిచి ఉన్నాడు ఆనందరావు తెల్లనైన వెలుగుతో నిండిన నల్లనైన చీకట్లను చూస్తూ ... అపశ్రుతి సంగీతాలకు లయ వేస్తున్న నిశ్శబ్దాన్ని వింటూ ... బజారు బీభత్సంలో బస్సుల రొదలో ప్రశాంతతను వెతుకుతూ ...

విలువైన వలువల లోపల శిలలైన గుండెలు గల జనారణ్యంలో విలాసంగా నిలచివున్న నీకు తన ఉనికి చిరాకు కలిగించవచ్చనే భయంతో, తన మాసిపోయిన జీవితంలో పాతిక సంవత్సరాల దొంతర క్రింద నలిగి మాసి పాత చిరునవ్వు శిథిలాలను చూపించి నిన్ను కానీ అడగడానికి వస్తున్న జీవచ్ఛవం, శతసహస్రచ్ఛాయలతో క్షణక్షణం విస్తృతమౌతున్న సారవంతమైన శ్మశాన భూవాటిక మధ్య – నిలిచి ఉన్నాడు ఆనందరావు – తన శరీరాన్ని స్వహస్తాలతో భూస్థాపితం చేసే సంకల్పంతో.

బజారులో భోజన హోటలు బోర్డుల నీడలో తొమ్మిది గంటల మీద ఇరవైమూడు నిముషాల మీద – ఇంక సరిగ్గా ఏడు నిముషాలలో భోజనహోటలు మూస్తారు.

బజారు ఆవలిస్తున్నది. బద్ధకంగా మత్తుగా పొగరుగా అనుకున్నాడు ఆనందరావు. అతనికి ఆవలింత రాలేదు. ఆకలి వేసింది. ఎవరో ఇంకెవరితోనో అంటున్నారు- సినిమా లేదు, గినిమా లేదు. చప్పున భోంచేసి పోయి పడుకుంటాం. ఆనందరావు వెనక్కి చూశాడు. అతని కడుపులో కాముడు గావుకేక పెట్టాడు. కసిరి కొట్టాడు. వాళ్ళను "చూసైనా బుద్ధి తెచ్చుకో. ఇంకా ఆరు నిముషాలలో హోటలులోకి వెళ్ళి భోజనం ఏర్పాటు చెయ్యి."

ఆనందరావు జవాబు: నువ్వు బెదిరిస్తే ఇక్కడ ఝడిసేవాడు లేడు.

కాముడు: ఈవాళ భోజనం పంపకపోయావా నేను నిరసనదీక్ష ప్రారంభిస్తా.

ఆనందరావు అదే నే కోరేది.

కాముడు: అందరూ సత్యాగ్రహం చేస్తారు. జాగ్రత్త. రేపు నీ గది నుంచి బయటకు రావు.... మళ్ళీ బజారు మొహం చూడవు.

ఆనందరావు: ష్ ! ఆగు తగ్గు, ఫ్రెండొస్తున్నాడు.

కాముడు: కోతలు, శుద్ధకోతలు !

ఆనంద: ఒట్టు! సాయంత్రం నేను పలకరించలే? వాడే మళ్ళీ వొస్తున్నాడు.

కాముడు: అప్పుడివ్వని వాడు ఇప్పుడిస్తాడా ?

ఆనంద: అదంతా నీ కెందుకు రెండు నిమిషాలాగు – కాఫీ, తప్పితే టీ పంపుతా.

కాముడు మొండి జవాబు: చచ్చినా ఒప్పుకోను కాఫీ టీలకు. ఇవన్నీ పోసి మభ్యపెట్టొద్దు. చెప్తున్నా. నువ్వు కాఫీ పంపించు తిప్పికొడతా.

ఆనందరావూ మొండికెత్తాడు. వినిపించుకోలే. సిగరెట్టు ముట్టించాడు. కంగారుగా చిరునవ్వు పులుముకొన్నాడు మొహం మీద. ముస్తాబు పూర్తి అయింది. పరిచయం తక్కువ కాబట్టి అతడి దగ్గర అప్పు పుట్టే అవకాశం ఎక్కువే.

ఆనంద: హలో! ఏమండీ !

స్నేహితుడు: ఏమండీ!




# Bayshore Ophthalmology, LLC



**SUREKHA COLLUR, MD FRCS**
*Board certified Ophthalmologist*
**Fellowship trained in Glaucoma**
NJ Top Docs
New Jersey's Total Healthcare Resource



**MEGGAN C. HEINZ , OD**
*Doctor of Optometry*
**Lic#27OA00597902**
**OM#27OM00040802**

**CATARACT ▪ GLAUCOMA ▪ EYELIDS ▪ PRK ▪ MULTIFOCAL LENS IMPLANTS**
**Femtosecond Laser Assisted Cataract Surgery**

## Visit Our Onsite Optical Shop

**Evening Hours and Saturdays**
*YOU CAN MAKE APPINTMENTS VIA OUR WEBSITE*
www.bayshoreophthalmology.com

| We Offer CareCredit Low Monthly Payment Plans | *719 North Beers Street • Holmdel* **732 264 6464** | Like us on Facebook |
| --- | --- | --- |

నిశ్శబ్దం. ఆనందరావు ఇకిలించాడు. కడుపులో కాముడు సకిలించాడు.

కాముడు: టైము. టైము.

ఆనంద: ఏమిటండీ విశేషాలు.

స్నేహితుడు: ఏమున్నాయండీ. సినిమాకి బయల్దేరారా?

ఆనంద: కొత్త సినిమాల్లేవండీ. చాలామట్టుకు చూశాను. వస్తారా దేనికేనా పోదాం?

లోపల కాముడు కథకళి నృత్యం ప్రారంభించాడు.

కాముడు: పొగరెత్తిందా ? టైం ఐదు నిమిషాలే. జాగ్రత్త.

ఆనంద: నోరు మూసుకో! నాకా మాత్రం బుద్ధి లేదా?

స్నేహితుడు సందేహం అభినయించాడు.

ఆనందరావు ఎదురు చూసిన క్షణం వచ్చింది.

ఫరవాలేదు లెండి. ఇవాళ కాకపోతే రేపు. అదీకాక నాకు ఒంటో బాగుండలేదు లెండి. రేపెళ్దాం. ఔనుగాని, మీరు తక్షణం ఓ మంచి పని చేయాలి.

ఉత్సాహం ప్రకోపించింది. ప్రవాహం సాగింది.

మరేం లేదు. నాకు ఒక్క రూపాయి అప్పివ్వండి. రేపు మనం పిక్చరుకెళ్ళినపుడు నేను తెస్తా.

స్నేహితుడు విచిత్రంగా నవ్వాడు. వెరీసారీ. లేదండీ. ఇందాక మీరు సినిమాకు వెళదాం అన్నపుడు సందేహించా నందుకే. నిజానికి నాదగ్గరున్నది– అంటే ఇపుడు ఆరు కానులు.

నిరాశపడటానికీ, తిట్టుకుందుకూ టైము లేదు ఆనంద రావుకు.

కాముడు హేళన చేశాడు. హి హి హి అంటూ.

ఆనంద: ఫరవాలేదు లెండి. కాని ఆ ఆరుకాన్లూ ఇవ్వం డి చెప్తా. మవుంటు రోడ్డులో ఒకడు డబ్బివ్వాలి. అక్కడికి వెళ్తా. థాంక్యూ. రేపు వస్తారుగా సినిమాకు. డబ్బు ఒక వేళ లేక పోయినా మానకండి. నా దగ్గర బోలేడుంటుంది, గుడ్ నైట్.

గాలివాన వెలిసింది. ఆనందరావు కాముడిని పిలిచాడు. టీ పంపనేయ్?

కాముడు: అక్కరలేదు. నీ నెత్తిన పోసుకో.

ఆనంద: సిగరెట్టు కూడా కాలుద్దాం.

కాముడు: నీ నెత్తిన కొడతా.

ఆనంద: నెత్తి థీము వదిలెయ్. అయినా మరెలాగ చెప్పు. గంట నుంచి ఇక్కడే వున్నాం గదా? ఒక్కడిచ్చాడూ అప్పు? బాకీ వున్న వాళ్ళు అయిపే లేరు.

కాముడు: నిన్ను అప్పులెవడిమ్మన్నాడు?

ఆనంద: నే తీసుకోవడం లేదూ?

కాముడు: ఏడు నీ ఖర్మ ... రేపటి నుంచి సమ్మె ప్రారం భం.. ఇదే నోటిసు.

ఆనంద: ఆగు ఆగు... అప్పుడే ప్రకటించకు. పాత ఫ్రెండొ స్తున్నాడు... అధమం బన్ రొట్టేనా పంపిస్తా.

కాముడు: ఉద్ధరించావులే – వాడిచ్చాడు. నువ్వు పంపావు.

ఆనంద: కాదులే. వీడికిదివరకు బోలెడు డబ్బిచ్చా. ఇప్పుడు వాడుద్యోగం చేస్తున్నాడు... ఏం రోయ్ రాజు!

రాజు: ఏం రోయ్! ఏమిటి, నువ్వింకా ఈ వూళ్ళోనే ఉన్నావూ?

ఆనంద: ఎప్పట్లాగే.

రాజు: ఏమిట్రా ఆ పుస్తకం?

కాముడు: మళ్ళా ఆ పుస్తకం మీద చర్చిస్తావా?

ఆనంద: లేదు... లేదు... ఇదా! ఇది పుస్తకం. చూస్తావా. చూడు. తీసుకుపో చదువుకో... ఇప్పుడు వివరాలు అడక్కు.

రాజు: బాగుంది... అవునుగాని అదీ.

ఆనంద: ఒద్దొద్దు అది సినిమా... బావుంటుంది... ఆపెయ్, దాన్ని గురించి వాదించకు.

రాజు: ఏమిట్రా అది ! ఇలా మాట్లాడుతున్నావు?

ఆనంద: నిజం చెప్తా. ఇప్పటికి ఆ సినిమా గురించి ఐదు గురితోను, ఈ పుస్తకం గురించి ఇద్దరితోను చర్చించా. వాళ్ళు వాగి నన్ను వాగించి వెళ్ళిపోయారు. వాళ్ళకు కాలక్షేపం, నాకు వృత్తీని.

కాముడు: మొత్తానికి నీ బుద్ధి పోనిచ్చుకున్నావు గాదు. వాగుడు ఆపవా?

ఆనంద: ఓదార్పు అయిపోయింది. కొంచెం ఆగు. అయి నా మధ్యాహ్నం పంపిన బఠాణీలేం చేశావు?

కాముడు: ఇవాళ కాదు నిన్న పంపావు.

ఆనంద: ఒరేయ్ రాజూ, ప్రమాదం వచ్చి పడింది. నీ ఇష్టం వచ్చినట్టనుకో గాని, నాకు హఠాత్తుగా ఒక రూపాయి అవసరం.

అంత లేకపోతే అర్జంటుగా తొమ్మిదణాలు అత్యవసరం. ఎంతిస్తావు? టైం లేదు. చెప్పు.

ఆనందరావు కళ్ళు చెమ్మగిల్లాయి. తననూ, తన ఆకలి నీ కూడా ఏవగించుకున్నాడు. మమకారం అనే పదానికి భాషలో తావిచ్చినందుకు చిరాకుపడ్డాడు. రాజు చాలా తాపీగా, సావకాశం గా సిగరెట్టు తీసి అంటించాడు. ఆనందరావుకు ఒకటిచ్చాడు.

రాజు: ఇదేరా నా దగ్గరున్నది. ధన రూపంలో మిగిలినది కటాకటిగా బస్ చార్జికొస్తుంది.

ఆనందరావు ఉసూరుమని నిట్టూర్చాడు.

కాముడు: అయిందా. స్వస్తివాచకం పాడు.

రాజు: దేనికిరా డబ్బు– భోజనానికేనా?

పరాకుగా, ఎటో చూస్తూ అన్నాడు ఆనందరావు – అవును కాబోలు.

రాజు నవ్వాడు. పొద్దుట భోం చేశావా ?

లేదు.

రాజు రోడ్డు మీద పోతున్న అమ్మాయిని సావకాశం గా చదువుకుంటూ యధాలాపంగా అడిగాడు. ఎన్నాళ్ళయిందిరా భోం చేసి?

భోజనం మీద పూర్తిగా ఆశ వదులుకుని, గత అరవై నిముషాలలోనూ, తను కొత్త కొత్త వాక్యాలతో ఏడుస్తూ, నవ్వుతూ, ఇకిలిస్తూ, వెక్కిరిస్తూ, విమర్శిస్తూ రూపాయి అప్పుకోసం ఎంత మంది స్నేహితులను, పరిచితులను ఎంటర్ టయిన్ చేశాడో సమీక్షించు కుని తన మీద తనే జాలి పడుతూ, ఆకలోయ్ అని గోల చేసే కాముడిని అసహ్యించుకుంటూ ఉన్న ఆనందరావుకు రాజు వేసిన ఈ ప్రశ్న బాధ కలిగించలేదు. కాముడు నిద్రపోయాడు. కడుపులో గోల అణిగింది. ఎటో చూస్తూ పరాకుగా జవాబిచ్చాడు.

జ్ఞాపకం లేదురా, మొన్న పొద్దున్నో అటు మొన్న రాత్రో అని.

రాజు త్రుళ్ళిపడటానికి ఉపక్రమించాడు.

ఆనందరావు వారించాడు. కంగారుపడకురా. అధమం నాముందు ప్రదర్శించకు. ఇప్పు నీ సింపతీ అడగలేదు. రూపాయి అడిగాను. ఫరవాలేదులే. మనుషులు ఏం లేకపోయినా కొన్నాళ్ళు బతుకుతారు.

రాజు కొంచెం బాధతో అన్నాడు. ఒరేయ్ నిజంగా లేదురా. నీకివ్వాలి కూడాను. కాని – హఠాత్తుగా రాజు చేతులు కట్టి



వివేకానందస్వామిలా నించున్నాడు, తన పల్చటి చొక్కా జేబులో రూపాయి నోట్లు బయటకు కనపడతాయని గ్రహించి.

***

మూడు రోజులయిందండి భోంచేసి, మాదీవూరు కాదండీ అన్నాడు ముష్టివాడు. ఆనందరావు గొణుక్కున్నాడు. నేనూ అంతే నోయ్. మాదీ ఈ వూరు కాదు.

ముష్టివాడినని ఒప్పుకుని ముష్టి అడిగాడు వాడు. చేతులో వున్న ఆరుకానులూ ముష్టివాడి కిచ్చాడు ఆనందరావు.

***

క్రీనీడ పొడుగు కొలుచుకుంటూ, నిర్వికారమైన మన స్సుతో నిలిచి ఉన్నాడు ఆనందరావ్. ఏడోనిమిషం పూర్తికాగానే తన గదికి వెళ్ళిపోతాడు. బజారులో డ్యూటీలో ఏభై సెకండ్ల వ్యవధి ఉంది. ఏభయిసెకండ్లలో ఏభయి కోట్ల లోకాలు సృష్టించు కుంటాడు ఆనందరావు. మెత్తగా, నిశ్శబ్దంగా, అందంగా అందమైన కారు ఆనంద రావు ఎదుట ఆగింది. కారు లోపల సీత ఉంది.

అందంగా నవ్వాడు సీతను చూసి. ఆ నవ్వు తెలుపు కన్న తెల్లగా ఉంది. సీత రెండు క్షణాలు ముగ్ధురాలై విప్పారిన నేత్రాలతో చూసింది ప్రేమగా, అమాయకంగా, ఆకర్షణీయంగా, అందంగా, ఆనందంగా ...కారు తలుపు తీసింది సీత. ఆనందరావు కారెక్కాడు. మెత్తగా, నిశ్శబ్దంగా అందమైన కారు ప్రవహించింది. అందమైన సీత ఆనందరావును దగ్గరకు తీసుకుంది. ఆనందరావు ఆనందం భరించలేక చనిపోయాడు... తన లో, తన సీతలో, సీతలో మునిగిపోయిన తనలో మునిగి చని పోయాడు.

***

చనిపోయిన ఆనందరావు నానా వీధులు తిరిగి తన రూము వున్న వీధి చేరాడు. ఏభయి కోట్ల ప్రపంచాలలోని ఏభై కోట్ల కార్లనూ, ఏభై కోట్లసీతలనూ, ఎడం కాలితో తన్ని పారేశాడు ఆనందరావు. నాయరు కొట్టు చూడగానే కడుపులో కాముడు అగ్గి రాముడయ్యాడు.

తక్షణం ఆనందరావు మొన్నటి (భోజనం చేసిన రోజు) చిరునవ్వు మొహానికి రాసుకుని, నాయర్ కొట్టులోని కెళ్ళాడు.

నాయర్ ! చూడూ, నీకు మొత్తం ఎంత బాకీ అన్నావు.. రూపాయి పదమూడణాలు కదూ? సరే, ఇప్పుడు ఒక బన్నూ, సింగిల్ టీ, ఒక అణా చార్ మినార్ సిగరెట్లూ ఇచ్చేయ్. రేపు సాయంకాలం మొత్తం రెండు రూపాయలూ ఇచ్చేస్తా. అబ్బే.. మరేం ఫరవాలేదు.. తప్పకుండా.. ఒకవేళ రావలసిన డబ్బు రాకపోతే పేపర్లు అమ్మైనా సరే నీకిస్తా... అవుస్లే కష్టమే అనుకో, నాకూ తెలుసుగా... టీ స్ట్రాంగా చెయ్యి.

## మబ్బువానా – మల్లెవాసనా

కీ. శే. బాపు

తెర మీద మధుబాల సిగపూల సొగసు చూడగానే మాధవరావులో ఒక మధురానుభూతి కలిగి, యతిప్రాసయుత మైన వాక్యంలా రమణీయ రూపం ధరించి, తీరని కోరిక అంత పెద్ద కెరటంలా లేచి, అందంగా విరిగిపడి మనసును కలవరపరిచింది. సీత, వెన్నెల , మల్లె పూలు, అందమైన ఊహాలు, మబ్బూ, వానా ఇలాంటివన్నీ అతనికి గబగబా జ్ఞాపకం వచ్చేశాయి. ఇంటికి బయలు దేరాడు.

మాధవరావుకి మల్లెపూలంటే ఇష్టం.

"సీతా! నువ్వు జడలో మల్లెపూలు ముడుచుకుంటే ఎంత బావుంటావనుకున్నావ్ ! పిల్ల తెమ్మెరలు ఆ మల్లెల చల్లటి పరి మళాన్ని మెల్లిగా, నా నాసాపుటాలకు విందుగా అందజేస్తుందో ఎంత బాగుంటుందో - ఈ లోకమే మరచి పోతా! – అదొక మధురా నుభూతి" అని మాత్రం ఎప్పుడూ అనలేదు. అతనికి అలాటి మాటలాట్టే సయించకపోవడం ఒక కారణం.

రెండోది – తన అర్ధాంగి సవరం వాడుతుంది. అందుకని "నీ సవరంలోని పువ్వులు" అని వాక్యం సవరించాలి. దాంతో పోయెట్రీ కాస్తా పోసేపోయె.

'టంటింటం టింటంటం' అన్నాడు మాధవరావు హీరో దగ్గర్నుంచి వచ్చిన ఉత్తరాన్ని గుండెలకి హత్తుకుంటూ "అట్టతోట" లో హిందీ హీరోయిన్ పాడిన పాటను యధాశక్తి అనుకరిస్తూ.

ఇంకో నిమిషం తరవాత తలుపు తాళం తీసి, లోపల బల్ల మీద పడేస్తూ "టింటర టిం.టం టర టరటం " అని కూడా అన్నాడు ప్రస్తుతం సీత ఇంట్లో లేదు కాబట్టి ఇంకో నాలుగు టరటాలు కలిపి పాడినా ఫరవాలేదు.

ఆఫీసు నుంచి తిన్నగా సినిమాకెళ్ళి హోటలువాడు "ఇది అన్నమే" అని హామీ ఇచ్చిన పదార్థాలను వాడు నొచ్చుకు పోతా డేమో అని తను కూడా అది అన్నమే అని నమ్మేసి తిని ఇంటికి వచ్చాడు.

సీత ఉదయం బయుదేరి పక్క ఊళ్ళో చుట్టాలింటి పెళ్ళికి వెళ్ళింది. రేపో ఎల్లుండో వస్తుంది.

రాత్రి పదిన్నరవుతోంది.

***

"పెదర్ యమగా ఉంది" అనుకున్నాడు. అందువల్ల తెగించి గోల్డు ఫ్లేకు పెట్టి కొనేశాడు మాధవరావు. రూపాయి నోటు తీసుకుని మళ్ళీ లిక్కి లిక్కి మని అణా చిల్లరివ్వటమేమిటని, అడక్కుండానే కొట్టు వాడు డీలక్స్ అగ్గి పెట్టె చేతుల్లో పెట్టాడు. పిల్లలు కలవాడు పోనీలే – అని మాధవరావు అడ్డు చెప్పలేదు.

సిగరెట్టు వెలిగించి, లైటార్పి పక్క మీద పడ్డాడు. బయట గాలిజోరుగా వీస్తోంది. కొద్ది నిమిషాలకి చినుకులు ప్రారంభించాయి. పొడినేల మీద తొలి చినుకులు పడగానే వచ్చిన వాసనకి మాధవ రావు ముగ్ధుడై పోయాడు. "హో ! మల్లెపూల వాసంకంటే బావుం దే" అనుకున్నాడు.

వారం రోజుల క్రితం సంగతి గుర్తొచ్చింది.

తెల్లారి అయిదింటికి వాన మొదలెట్టింది. వానంటే కూడా మాధవరావుకి ఎంతో ఇష్టం. పెళ్లవని రోజుల్లో వానొచ్చినపుడల్లా, పక్కన తనకిష్టమయిన చక్కటి అమ్మాయిని చెక్కిలికి చెక్కిలి ఆనించి మరీ వాన చూడాలనుండేది.

పెళ్ళయిన తరువాత ఒక రోజు వాన రాగానే ఆ సంగతి గుర్తుకొచ్చింది. ఇప్పుడు సీతని లేపి, చెంపకి చెంప ఆనించి వాన చూద్దామని అడుగుతే, నిద్దరమత్తులో ఆఅమ్మాయి కంగారు పడ చ్చు. అయినా లేపాడు.

"ఊ" అంది సీత కళ్ళు తెరవకుండానే.

"వాన" అన్నాడు తను.

"కిటికీ తలుపులు మూసేయండి. జల్లు కొడుతుంది" అంది సీత.

మాధవరావుకి చిరాకేసింది.

"అబ్బే అది కాదు. కిటికీ దగ్గర కూర్చుని వాన చూద్దాం రా, లే" అన్నాడు కోపంగా.

సీత ఆవులించింది. " బావుల్దండీ – హాయ్. అదే బావుల్ది. అర్థరాత్రి వేళ అంకమ్మ శివాలన్నట్టు, చాల్జాలు, పడుకోల్దీ" అంది – అటు వైపు తిరిగి.

"టెక్నికల్ అబ్జక్షను. అర్ధరాత్రి కాదు – ఇపుడు అయిద యింది- తెల్లారి-" అన్నాడు ఇంకా కోపంగా.

సీతకి ఇవేమీ వినిపించినట్టు లేదు.

మండిపోయాడు మాధవరావు.

దడదడా లేచి కోపంగా పళ్ళు తోమేసి(తనవి) ముఖం కడిగేసుకుని, అంతకన్న కసిగా పదహారు అగ్గిపుల్లల సాయంతో కుంపటిని అంటించి పారేశాడు. మళ్ళీ తెచ్చి వంటింట్లో పెట్టి వసారాలో కొచ్చేప్పటికి గూట్లో పాలగిన్నె ఖాళీగా కనిపించింది.

ఇంకా పాలవాడు రాలేదు – వాన పడ్డం మూలాన్ని వాడు, బహుశా వాడి తాలూకు అర్ధాంగి చెంపకి చెంపానించి వాన చూస్తున్నాడేమో! వాడి బొంద – వాడికి రోమాన్సేమిటి, కల్చరుం డదు – బహుశా. బియ్యే గియ్యే చదివాడా ఏడిశాడా ... మాధవ రావు నిశ్శబ్దంగా చిన్న కథాకళీ నృత్యం చేసి పడక్కుర్చీలో కూచుని నిద్దరోయాడు.

ఇపుడా సంగతి ఆలోచించుకుంటూంటే ఆ రోజు ఎప్రోచ్ బాగులేదనిపించింది.

"అసలలా కాదు. మృదువుగా మాట్లాడి వుండాల్సింది " అనుకున్నాడు.

బయట వాన జోరు తగ్గింది. కిటికీలోంచి వచ్చే గాలికి దుప్పటి మడత పడింది. సిగరెట్టు బయటికి విసిరి, దుప్పటి సరి చేసి తలగడా మీద తల ఆన్చాడు.

మల్లెపూల వాసన గుప్పుమంది.

నిన్న రాత్రి సీత – పక్కింటి వారి అమ్మాయి తెచ్చి పెట్టినవీ, తను అంతకుముందే కొన్నవీ కలిపి జడలో రోజు కంటే మరిన్ని పూలు తురుముకొంది. వాటి తాలూకు పరిమళం తల గడాని అంతటా అలముకొని, జవరాలిని కంచుకంలా గాఢాశ్లేషం

చేసుకుందనిపించింది. మర్నాటికి ఆపరిమళం అలాగే ఉండటం గమనించిన మాధవరావులో తక్షణం మనోహరమైన ప్రణయ భావాలు, మధురస్మృతులు మెదలాయి. అమాంతం సీత అంటే ప్రేమ పెల్లుబికింది.

తను మొదటిమాటుగా పెద్దపండుక్కి అత్తారింటి కెళ్ళినపుడు, గుమ్మం దగ్గర మల్లెపూలు బేరం చేస్తున్న సీత అపుడే రిక్షా దిగిన తన్ను చూడగానే బోలెడు సిగ్గుపడిపోయి గబుక్కున లేచి, గడప తగిలి బోర్లా పడినంత పనిచేసి, వసారా తుడుస్తున్న పనిమనిషిని ఢీకొట్టి పడిపోకుండా నిలదొక్కుకుని లోపలికి పరిగెత్తికెళ్ళిపోయిన సందర్భం తలచుకుని తక్షణం తనూ బోలెడు సిగ్గు పడిపోయాడు. ఆ మైకంలోనే రిక్షావాడు 'పావలా ఇప్పించండి బాబూ ' అని అడుగుతూంటే, ఇంతకంటె చచ్చినా దమ్మిడీ ఇవ్వనని వాడి చేతులో పరాగ్గా అర్ధ రూపాయి కాసు పెట్టేశాడు తను.

రాత్రి డాబాలో వెన్నెలకింద పక్కవేశారు. భోజనాలయిన తరువాత, మామగారు తనకొచ్చిన జలుబు గురించి చెబుతూ, అణ్వస్త్ర పరీక్షలూ, వాటి దుష్ఫలితాలూ వివరించి, అమెరికానూ, బ్రిటన్-నూ, తలవాచేట్టు తిట్టారు. అసలు ఇలాంటి ఆటంబాంబులు మన పూర్వులు ఎప్పుడో కనిపెట్టి పారేశారని చెప్పి ఆయన బోల్డు గర్వపడి పోయాడు. మళ్ళీలేచి, కాశ్మీరం మీదికి దండయాత్ర ఆరంభించేటప్పటికి, మాధవరావు వెకిలి నవ్వు నవ్వేసి, చప్పట్లు కొట్టినంత గట్టిగా చిటికెలు వేస్తూ ఆవలింతలు అభినయించే సరికి విముక్తి లభించింది.

భోజనం అయి పదిహేను నిముషాలయింది. అంతవరకూ సిగరెట్టే కాల్చలే. డాబా మీదకు వెళ్తూనే వరసగా రెండు కాల్చేసి అయిన కాలనష్టం భర్తీ చేశాడు.

తెల్లటి వెన్నెల క్రింద తెల్లటి పక్క మీద పాల కెరటం లాంటి మెత్తటి తెల్లటి దుప్పటి – దుప్పటి మీద ఆ కెరటపు నురగలా తెల్లటి మల్లెపూలు. "ఓహ్ ఏమి టేస్టు రా " అనుకుని గుండెలు బాదుకున్నాడు. "యమటేస్టు" అని తనే జవాబు చెప్పుకున్నాడు.

సరే – తరువాత మెట్లమీద గాజుల గలగల. దరిమిలా కనబడిన సీత మొహం తాలూకు కాటుకకళ్ళు మిలమిలా, ఆపైన శబ్దాలంకారం కోసం ఆమె చేతి మరచెంబు తళతళా మొదలైన ఏర్పాట్లు చూసి మాధవరావు మురిసిపోయాడు.

వర్షజలంతో శుభ్రంగా కడిగేసిన నక్షత్రాలను, పల్చటి మబ్బుతెరలలోంచి చూస్తూ వుంటే, ఆ తారలు మరింత మనోహరంగా తియ్యటి తొయ్యలి గురించిన మధురభావాలలా కనిపించి అనిపించాయి.

లోగడ తాను చూసిన హిందీ సినిమా తాలూకు హీరో లాగ, తను వదిలిన సిగరెట్టు పొగలోకి ఫోటోజెనిక్ గా చూస్తూ " ఇవే గాబోలు ... మధుర స్మృతులంటారు హాలీ." అనుకున్నాడు మాధవరావు.

"అంటే అన్నారు గాని ఇవన్నిటిని లేక వీటన్నిటినీ సీతకు గుర్తు చెయ్యాలి, చేసి ఆమె ముఖం మీద కనబడే సిగ్గు దొంతర్లు చూడాలి. ఆమె పెదాల మీద పూచే అలతి నవ్వుల పువ్వులను ఆఘ్రాణించి, అలాటి చిరునవ్వు నవ్వినందుకు ఆ పెదాలను యధాశక్తిని సత్కరించాలి. ఆ" అనుకున్నాడు మాధవరావు. "రానీ చెప్తా" అని గట్టిగా అన్నాడు . వచ్చేదాకా నిదుర పోవచ్చుననుకుని మెల్లిగా నిద్రకు ఉపక్రమించాడు.

మర్నాడు సాయంకాలం ఆఫీసు నుంచి ఇంటికి వచ్చేప్పటికి సీత వచ్చేసింది.

మొహం కడుక్కుని కాఫీ తాగుతూ తను చెప్పదలచుకున్నది చెపుదామనుకున్నాడు గానీ, ఆ అమ్మాయి చాకలాడికి బట్టలేస్తున్నదని చూసి, ఇది మంచి సమయము కాదు అనుకుని విరమించుకున్నాడు. భోజనాదికాలు పూర్తి చేసిన తరువాత వెన్నెలలో అయితే భేషుగ్గా ఉంటుందని నిర్ణయించుకున్నాడు.

సీత వంటిల్లు కడిగి ముగ్గెట్టి, తాళం వేసి వచ్చి, పక్కన కూచుని తమలపాకుచిలకలు చుట్టి నోట్లో వేసుకుంటోంది.

మాధవరావు "రైరో" అని పుంజుకున్నాడు. వెంటనే సరళపద ప్రవాహం ఉహూ సెలఏరులాగా వేలువడకపోయినా ఉపోద్ఘాతంగా గొంతు సవరించుకుని సకిలించాడు "ఏమిటి ... ఆ" అన్నాడు.

నోరు తమలపాకులు నమలడంలో పూర్తిగా నిమగ్నమయి ఉన్నందున కళ్ళతోనే "ఏమిటి" అంది సీత. అని, జవాబుకి ఎదురు చూడకుండా, తమలపాకుల పళ్ళెం, వక్కపొడి భరిణా బీరువాలో పెట్టడానికి అటే వెళ్ళింది. కాస్సేపు తెల్లబోయి

తమాయించుకుని " సీతా – ఇలారా" అన్నాడు మాధవరావు. దగ్గరకొచ్చింది సీత.

సీతను దగ్గరగా చూడగానే తాను చెప్పదలచుకున్నది అప్పటికి వాయిదా వేసి "పెళ్లి బాగా జరిగిందా" అన్నాడు.

"ఆ పెళ్లికేం. దివ్యంగా జరిగింది. మీరు రాలేదని చాలా ఇదయ్యారు కూడాను" అంది సీత. .. మళ్ళీ వెళ్ళి బీరువా తలుపు మూస్తూ.

మాధవరావుకు చిరాకేసింది. సీత మీద కోపం వచ్చింది – ఆ మాత్రం అర్థం చేసుకోదేమని.

కుదుటపడి, ఫ్లాష్ బాక్ తో ఆరంభించడం మంచిదని " నేను పెద్ద పండక్కి మీ ఇంటికొచ్చినప్పుడు గుర్తుందా-" అన్నాడు.

"లేకేం. అన్నట్టు అపుడు మా అమ్మ నాకు పెట్టిన చీర గుర్తుందా ఎర్రంచు బార్డరు నల్లచుక్కలు ఉంటాయి. అలాటిదే మగ పెళ్ళివారు పెట్టారండీ నిన్న పెళ్ళిలో. పదిహేను రూపాయాలు తక్కువలోనే కొన్నరుటండీ. అపుడు మా అన్నయ్యకి చెప్పా కూడాను. వెళ్ళి మళ్ళీ సరిగ్గా ధర కనుక్కురారా అని, బడుద్ధాయి వినలేదు. బావుండదే తీసేసుకున్నాం కదా అని సణిగాడు. కానీ భలే ఉందండీ... "మంచినీళ్ళు! మంచినీళ్ళు!" అన్నాడు మాధవరావు.

తెచ్చిచ్చి వెళ్ళి పక్క మీద వాలింది సీత. "నిన్న రాత్రంతా నిద్దరలేదూ " అంటూ.

మాధవరావు పిడికిళ్ళు బిగించాడు. పళ్ళు నిశ్శబ్దంగా కొరికాడు. ఆఖరి ప్రయత్నం చేశాడు. గొంతుకని సాధ్యమైనంత మెత్తగా వినబడేటట్టు చేయ ప్రయత్నిస్తూ.

"సీతా! నిన్న రాత్రి తలగడాల మీద తల ఆన్చగానే వాసన..."

"అబ్బే మాసిపోయాయండీ – ఇవాళే చాకలాడికి వేసేశా. కొత్తవి తొడిగాలెండి – హాయ్ పడుకోండి బాబు నిదరొస్తోంది" అంది సీత ఆవులిస్తూ ...

"లైటార్పేయండి బాబూ కాస్త." అనికూడా అంది.

"ఎర్రంచు బార్డరు. హు " అని సణుక్కుంటూ స్విచ్చి దగ్గర కెళ్ళాడు మాధవరావు.

## అశ్వమేధ యాగం

శ్రీ శ్రీ

"అమ్మకి ప్రాణం మీదకొచ్చింది. వెంటనే బయల్దేరు – రామం." తమ్ముడిచ్చిన టెలిగ్రామ్ చదువుకున్నాడు వెంకటే శ్వర్లు. ఒక్క క్షణం మట్టుకు మనసులోని ఊహలన్నీ స్తంభించి మెదడు శూన్యమయింది. కత్తి వేటుకి చర్మం తెగితే వెంటనే రక్తం రాదు. రక్తం రావడం ప్రారంభించడంతో వరదగా ప్రవహిస్తుంది.

ఊహాలు వరదలుగా ప్రవహిస్తున్నాయి. "... అమ్మ చచ్చి పోతుంది కాబోలు. సాయంత్రం మెయిల్లో బయల్దేరాలి. వెళ్ళే దాకా ఉంటుందో ఉండదో. రేపు వెళ్ళితే ముసలి ప్రాణం రేపటిదాకా నిలు స్తుందా? అయినా ఇవాళ బయల్దేరటానికి వీలులేదు. రేపు వెళ్ళ వచ్చు. చచ్చిపోదు ఫరవాలేదు. రేపే వెళతాను. మరి డబ్బు?"

తలకాయలో పందెపు గుర్రాలు పరుగెత్తుతున్నాయి.

డబ్బు సంగతి తలలో మెరిసిన వెంటనే "ఈ టెలిగ్రాము తోనే డబ్బు పోగు చెయ్యవచ్చు" ననే ఊహా పుట్టింది. ఒకచోట కాదు. పది చోట్ల సొమ్ము చెయ్యవచ్చు. తల్లి చచ్చిపోతోందంటే డబ్బు బదులివ్వని కఠినహృదయులుండరు. నలుగురైదుగురు బిర్ర బిగిసినా, ఐదారుగురై నా ఇచ్చి తీరుతారు. సుమారు నూరు రూపాయలు పడతాయనడానికి సందేహం లేదు. వెంటనే బట్టలు వేసుకున్నాడు. దమ్మిడీ అయినా లేదు. దగ్గరలో ఉన్నవాడూ, అడగ్గానే అప్పు ఇచ్చేవాడూ ఎవరని ఆలో చించాడు. మరెవరు సత్యనారాయణ ఉన్నాడు. నాలుగు వీధులు అవతల నడుచుకు పోవచ్చును. ఈ కష్ట సమయంలో పెళ్ళాం మెళ్ళో నగ తాకట్టు పెట్టి అయినా డబ్బు తెమ్మని అడగ దగినంత చనువూ, అవకాశం ఉన్నాయి.

"సత్యనారాయణ గారూ !"

"ఇంట్లో లేరండీ!"

ఏం అపశకునం! ఇంత పెందరాళే ఎక్కడికి వెళ్ళి పోయాడో! అన్నట్టు టెలిగ్రాము గదిలో వదిలిపెట్టలేదు కద!జేబు తడుముకున్నాడు. ఉంది. జేబులోనే ఉంది.

మరి ఈ సత్యనారాయణ ఎక్కడ దొరుకుతాడు కాఫీ క్లబ్బులోనా.. తన జేబులో రెండణాలయినా ఉంటే బాగుండును. అబ్బే కాఫీ క్లబ్బుకు వెళ్ళడు" ఇంట్లో కనుక్కుంటా, చెప్పి వెళ్ళాడే మో అడిగి చూదాం."

"సెంట్రల్ స్టేషనుకెళ్లారండీ. వచ్చాక మీరొచ్చినట్టు చెబుతాను." ఇంట్లో నుండి జవాబు. వీధి కొనని తనకి తెలిసిన సోడా దుకాణం నాయర్ దగ్గర ఒక పావలా తీసుకున్నాడు వెంకటేశ్వర్లు. బస్సులో పడ్డాడు. నిలబడే ప్రయాణం చేసాడు. గుర్రాలు మరీ జోరుగా పరుగెడుతున్నాయి మనస్సులో.

ప్లాటుఫారం మీద సత్యనారాయణని కలుసుకున్నాడు. ఇంకా మెయిల్ రాలేదు. "మా బావమరిది వొస్తున్నా"డని సత్యనారాయణ ప్రకటించాడు. ఎలా ప్రారంభిస్తే బాగుంటుంది "మీ ఇంటికి వెళ్ళితే నువ్వు లేవు. అర్జంటు పని మీద వొచ్చాను." అంటే? బడి కుర్రాడు పెన్సల్ గీతలు రబ్బరు పెట్టి తుడిచేసినట్లు మనస్సులోంచి ఆ మాటలను తుడిచి వేసాడు. ఏమీ అనకుండా జేబులోంచి వైరు తీసి సత్యనారాయణ కిచ్చాడు.

"అరే, పాపం! మీ అమ్మకి జబ్బుగా ఉన్నట్లు కూడా వినలేదే!"

"వృద్ధాప్యమే జబ్బు, బతకదు. లాభం లేదు. సాయంత్రం మెయిలుకి వోదామనుకుంటున్నాను." సత్యనారాయణ చూపులు శూన్యాన్ని చిన్న చిన్న పీలికలుగా తుంచుతున్నాయి. "పెడదామంటే డబ్బు లేదు ..." ఎవ్వరో నూతిలో పడిపోయినట్లు ఈ మాటలన్నాడు వెంకటేశ్వర్లు తొందరగా. సత్యనారాయణ కుడి చేతి బొటన వ్రేలినీ, చూపుడు వ్రేలినీ చాచి నుదుటిని పట్టుకుని "పాతిక రూపాయలయినా ఉండాలనుకుంటాను" అన్నాడు.

"ముప్పై రూపాయలు కావాలి. నువ్వే ఇవ్వాలి. ఎంత ముంచుకొచ్చినా ఎవరినీ నోరు విడిచి అడగలేను."

సత్యనారాయణది త్వరగా కరిగిపోయే గుండె. నగ తాకట్టు పెట్టి ఇస్తాననిపించడానికి వెంకటేశ్వర్లుకి ఐదు నిముషాల కంటే ఎక్కువ పట్టలేదు. మధ్యాహ్నం రెండుగంటలకి మీ ఆఫీసులో కలుసుకుని సొమ్ము తీసుకుంటానని చెప్పి వెళ్ళిపోయాడు వెంకటేశ్వర్లు. నరహరి సెట్టి దగ్గర పది రూపాయలు సంపాదించేసరికి తల ప్రాణం తోకకి వచ్చింది. టాక్సీ చేయించుకుని మైలాపూరు బ్యాంకుకు వెళ్ళాడు వెంకటేశ్వర్లు. బ్యాంకు గుమస్తా కామేశం, స్నేహితుడు కాడు గాని పరిచయస్థుడు. ఇలాంటి సన్నివేశాలలో స్నేహం కన్న పరిచయమే డబ్బు పలికిస్తుంది. బ్యాంకులో అర్ధగంట వ్యర్ధమై పోయింది. దమ్మిడీ కూడా మిగలలేదు. టాక్సీని పంపించివేసాడు. అనవసరంగా డబ్బు వేటకి ఎక్కువ పెట్టుబడి పెట్టకూడదని నిశ్చయించాడు.

ఇద్దరు ముగ్గురు వకీలు స్నేహితుల ఇండ్లకు నడుచుకుంటూ వెళ్ళాడు. టెలిగ్రామ్ చూపించి ఒకచోట ఇరవై ఇంకొక చోట ఇరవై ఐదూ పిండుకున్నాడు.

మధ్యాహ్నం పండ్రెండు గంటలకి జేబులో డెబ్బయి అయిదు రూపాయల జమ.

గుర్రాలు జోరు జోరుగా పరుగెత్తుతున్నాయి. సత్యనారాయణ ఇచ్చే ముప్ఫయి రూపాయలూ కలుపుకుని నూట ఐదు రూపాయలవుతాయి. ఇవాళ గిండీకి వెళ్ళిపోతాను. గుర్రపు పందాల ఆఖరి రోజు. చీకటితోనే ఎక్స్ ప్రెస్ ఎక్కేస్తాను. "రెండు మూడు వందలైనా గెలవకపోతానా" అనుకున్నా డు వెంకటేశ్వర్లు. నిన్న సాయంత్రం కొన్న "రేసింగ్ గైడు" కోటు లోపలి జేబులోంచి పైకి తీశాడు. సైంటిఫిక్ గా ఆలోచించి గుర్తులు పెట్టుకున్న గుర్రాల పేర్లు మరోమారు మననం చేసుకున్నాడు. ఇవాళ నువ్వు గెలిచితీరతావని ఎవరో రక్తంలోంచి సందేశాలు పంపుతున్నట్లనిపించింది. "మరి ఇంటికి వెళ్ళను. భోంచెయ్యాలని లేదు. టిఫిన్ చేసి సత్యనారాయణ ఆఫీసుకి, అక్కణ్నుంచే పార్కు స్టేషనుకి"

ఎలెక్ట్రిక్ ట్రెయిన్ లో కూర్చున్నాడు. ట్రిబిల్ ఈవెంట్ లో ఏడెనిమిది వందలొస్తే ఇవాళ చేసిన అప్పులన్నీ ఈ సాయంత్రమే తీర్చేస్తాను. కిందటి రేస్ లో ఈ నెల జీతమంతా తగలేసాను. అనుకున్న గుర్రాలని ఆడకుండా ఎవరో చెప్పిన మాట వింటే ఏమవుతుంది మరి? "ఇవాళ ఫరవాలేదు. కళ్ళు మూసుకుని ఆడేస్తాను. పుట్టమీద పెట్టినట్టు డబ్బొచ్చేస్తుంది. ఫుల్ ప్రూఫ్ గా ఆలోచించాను సైంటిఫిక్ గా అంచనా వేశాను. ఇవాళ నేను ఓడిపోవడానికి వీలులేదు."

వెంకటేశ్వర్లు సాయంత్రం గిండీ నించి మరలి వస్తున్నప్పుడు అతని జేబులో తొమ్మిదణాల చిల్లర డబ్బులు, రెండు సిగరెట్లున్న విల్సు పాకెట్టు, ఉదయం అందిన టెలిగ్రాము మాత్రం మిగిలాయి. అతనెంత సైటిఫిక్ గా ఆలోచించగలిగినవాడైనా గుర్రాలకి ఆ సబబులేవీ తెలియకపోడమే అతని పరాజయానికి కారణం.

## "అసమాన అనసూయ" – శ్రీమతి "కళా ప్రపూర్ణ" డా. అవసరాల అనసూయా దేవి



తెలుగు తిథుల ప్రకారం నూరు వత్సరాల వయస్సులో అడుగుపెడుగుతున్న జానపద గాన సామ్రాజ్ఞి, భావ గీతాల ఆద్యు రాలు, దక్షిణ భారత దేశం లో తొలి సినీ సంగీత దర్శకురాలు, "కళా ప్రపూర్ణ" డా. అవసరాల అనసూయా దేవి గారు తన 90 ఏళ్ల సంగీత, వ్యక్తిగత జీవితాన్ని అఖండమైన జ్ఞాపకశక్తితో ఇటీవలే తన ఆత్మ కథ భావితరాల కోసం రచించారు. "అసమాన అనసూ య" (నాగురించి నేనే) అనే పేరిట తమ 60వ ప్రచురణగా వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారు ఇటీవల వెలువరించారు. ఆ అపురూప గ్రంథం స్వయానా అనసూయ గారే ప్రధాన అతిథిగా ఆమె కుటుంబ సభ్యులు, అభి మానుల సమక్షంలో, అమెరికాలో తొలిసా రిగా గత ఫిబ్రవరి 20, 2016 నాడు దిగ్విజ యంగా ఆవిష్కరించబడింది. హ్యూస్టన్ సాహితీ లోకం వారి 67 వ "నెల నెలా తెలుగు వెన్నెల" గా రూపొందించబడిన ఈ కార్యక్రమానికి నగరంలోని సాహిత్యాభి మానులు, స్థానిక తెలుగు సాంస్కృతిక సమితి నిర్వహాక బృందం పెద్ద సంఖ్యలో పాలుపంచు కున్నారు.

చిలుకూరి సత్యదేవ్ నిర్వహణలో ముందుగా చిన్నారులు సంహిత పొన్నపల్లి , లాస్య ధూళిపాళ అనసూయగారు 1935 లో రాగం కట్టిన దేవులపల్లి వారి "జయ జయ జయ ప్రియ భారత జనయిత్రీ" పాటను ఆమె సమక్షంలోనే చక్కగా పాడి ఆవిడ ఆశీ స్సులు అందుకున్నారు. తరువాత చిన్నారి శ్రియ పెండ్యాల సృజ నాత్మక ఆంగ్ల కవిత "డెస్టినీ" తో ప్రారంభం అయిన ఈ కార్యక్రమం నాగ అంబటిపూడి, సుమన నూతలపాటి, కరుణాకర్ చోడవరపు స్వీయ కవితా పఠనం, ఉమా భారతి కోసూరి అనసూయమ్మ గారి మీద వ్రాసిన ప్రత్యేక కవిత మరియు ప్రసంగం, పద్మశ్రీ ముత్యాల ఆత్మీయ ప్రసంగం, అనసూయ గారిని ప్రశంసిస్తూ అహోబిల వజ్ఝల మురళి గారి మధురమైన స్వీయకవితాలాపన సభకి వన్నె తెచ్చా యి. ఇక గ్రంథ పరిచయ సభని మధు పెమ్మరాజు నిర్వహించగా శాయి రాచకొండ, సుధేష్ పిల్లుట్ల, దీప్తి పెండ్యాల "అసమాన అనసూయ" గ్రంథం లోని ముఖ్య విషయాలని ఎంతో ప్రతిభా వంతంగా సమీక్షించి ఆ పుస్తకం చారిత్రక ప్రాధాన్యతని వివరిం చారు. తన ఆత్మ కథలో పాఠకులకి గత 90 ఏళ్ల తెలుగు సామాజిక, సాంస్కృతిక, జానపద, భావగీతాల, సినీ సం గీతాల పుట్టుక నుంచి ఈ నాటి వరకూ సాధిం చిన ప్రగతిని, అందులో తన పాత్రనీ తేదీలు, ఫొటోలతో సహా కళ్ళకు కట్టినట్టు అనసూయ గారు వివరించి ఎనలేని సేవ చేశారని సభికులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా రామ్ చెరువు ప్రత్యేకంగా అనసూయ గారి జీవిత ప్రస్థానం మీద రూపొందించిన వీడియో ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.

తరువాత జరిగిన గ్రంధావిష్కరణ సభని వంగూరి చిట్టెన్ రాజు తనదైన శైలిలో ఆహ్లాదంగా నిర్వహించారు. గ్రంధావిష్కరణ మహోత్సవానికి "కళా ప్రపూర్ణ " అనసూయా దేవి గారినీ, ఆమె కుమార్తెలు సుప్రసిద్ధ నర్తకి రత్నపాప, సీత (టి.వి. ప్రొడ్యూసర్, మద్రాసు), కమల (వాషింగ్టన్, డి.సి.), కుమారుడు కృష్ణ గిరి లని వేదిక మీదకి ఆహ్వానించారు. అనసూయ గారు గ్రంధాన్ని ఆవిష్క రించి మొదటి ప్రతులని రత్న పాపకీ, ఇతర కుటుంబ సభ్యులకీ అందజేసి "వెన్నెల" నిర్వాహకులు చిలుకూరి సత్యదేవ్, మధు పెమ్మరాజు, శాయి రాచకొండ, సుధేష్ పిల్లుట్ల, దీప్తి & శ్రీనివాస్ పెండ్యాల, తెలుగు సాంస్కృతిక సమితి నిర్వాహకులు అర్జున్ ఘట్టమనేని (అధ్యక్షులు), ఉష రంగరాజ్, బ్రహ్మ బెరివీర, మాధవి ఆకారపు, రాజ్ పసల, శాంత సుసర్ల (ట్రస్టీ)లకు ప్రతులను బ హూకరించారు. ఈ సందర్భంగా అనసూయ గారు, చెల్లెలు సీత గారూ మొదటిసారి అమెరికా వచ్చినప్పుడు వారిచే పాడించి తనూ, స్వర్గీయ అనిల్ కుమార్ ప్రొడ్యూసర్లుగా అమెరికాలో రికార్డు చెయ్య బడిన మొట్ట మొదటి తెలుగు గ్రామఫోన్ రికార్డు "మన పల్లె పదాలు" జానపద గేయాల ఎల్.పి వివరాలు గుర్తు చేసుకుని ఆ సి.డి. ఈ నాడు అందరికీ అందుబాటులోకి తెస్తున్నట్టుగా శ్రీ వంగూరి చిట్టెన్ రాజు ప్రకటించారు. ఆ సి.డి. లో ఉన్న అనసూయ & సీత గార్ల గాత్రంలో 13 జాన పద గేయాలు ఈ క్రింది లంకెలో వినవచ్చును. http://www.madhuravani.com/#!asamana-anasuya/cybda రత్న పాప వ్యాఖ్యాన కర్తగా వ్యవహరించిన ఈ

రికార్డ్ లో ఆ నాడు అనసూయగారికి సహకారం అందించినది చెల్లెలు సీతగారితోపాటు గాయనీ గాయకులుగా వంగూరి చిట్టెన్ రాజు, దువ్వూరి హీరా & సూరి, వసంత లక్ష్మీ పుచ్చా, బిలకంటి గంగాధర్ కాగా వాయిద్య సహకారం అందించినది అనిల్ కుమార్, రవి తమిరిశ & డేవిడ్ కోర్బ్నీ.

అనసూయ గారి సేవలనీ, సంగీత ప్రతిభకీ తమ వంతుగా అధ్యక్షులు అర్జున్ ఘట్టమనేని నాయకత్వంలో తెలుగు సాంస్కృతిక సమితి వారు, సుప్రసిద్ధ నర్తకి ఉమా భారతి కోసూరి, సుప్రసిద్ధ గాయని శారద ఆకునూరి, తానా మాజీ అధ్యక్షురాలు పద్మశ్రీ ముత్యాల తదితర ప్రముఖులు అనసూయ గారిని దుశ్శాలువలు, పుష్పగుచ్ఛాలతోసత్కరించారు.అయ్యగారి సీతారాం "ఎందరో మహానుభావులు" పాటతో రూపొందించిన నేపధ్యగానం ఈ సత్కార కార్యక్రమానికి శోభ చేకూర్చింది. సంగీతసాహిత్యాల వాతావరణం లో తమని పెంచిన అనసూయ గారి గురించి రత్న పాప, సీత, కమల, కృష్ణ చేసిన ఆత్మీయ ప్రసంగాలు అనసూయ గారి ఉన్నత వ్యక్తిత్వానికి అద్దం పట్టాయి. అనసూయ గారి పుట్టిన రోజుని "జానపదోత్సవం"గా నిర్వహించడానికి సుధేష్ పిల్లుట్ల చేసిన సూచనని తెలుగు సాంస్కృతిక సమితి వారు వెనువెంటనే స్పందించి అంగీకరించారు. ఈ కార్యక్రమ నిర్వహణలో తోడ్పడిన లలిత రాచకొండ, రామ్ చెరువు, దీప్తి పెండ్యాల, "వెన్నెల" నిర్వాహక వర్గం, వేణు గోపాల్ జోశ్యుల మొదలైన వారు అభినందనీయులు.సుమారు ఐదుగంటల సేపు నిర్విరామంగా జరిగిన ఈ కార్యక్రమం ఆది నుంచీ ఆఖరి దాకా ఎంతో ఉత్సాహంతో తన సహజ సిద్ధమైన ఛలోక్తులతో, అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆహూతుల ప్రశ్నలకి వివరంగా సమాధానాలు చెప్తూ, ఔత్సాహికులకు సూచనలు ఇస్తూ అందరికీ ధన్యవాదాలు తెలిపిన వందేళ్ళ విదూషీమణి "కళాప్రపూర్ణ" డా. అవసరాల (వింజమూరి) అనసూయా దేవి గారికి యావత్ తెలుగు ప్రపంచం ఎంతో ఋణపడి ఉంది. ప్రభుత్వం కనీసం పద్మశ్రీ అవార్డుతో సత్కరించ వలసిన కర్తవ్యం ఉంది అని ఆహూతులు అభిప్రాయపడ్డారు. (వంగూరి ఫౌండేషన్,USA)



## సాహిత్య భారతి - విశేషాలు




తెలుగు కళా సమితి వారి “దుర్ముఖి” నామ సంవత్సర ఉగాది వేడుకల సందర్భంగా “సాహిత్య భారతి” వారి సమావేశం ఏప్రిల్ 16వ తారీఖు సాయంత్రం వుడ్ బ్రిడ్జి హైస్కూల్ ల్లో జరిగింది. ఈ సమావేశానికి దాదాపు 40 మంది దాకా సాహితీ ప్రియులు వచ్చారు. ఇండియా నుంచి వచ్చిన శ్రీ రాళ్ళపల్లి సుందరం గారు సమావేశానికి ప్రధానోపన్యాసకులు. సభ శ్రీ కాశీనాధుని సాంబశివ రావు గారి “ప్రార్ధనాపద్యా”లతో ప్రారంభమయింది. శ్రీమతి కాశీనాధుని రాధ గారు స్వాగతవచనాలు పలికారు. అటుతరవాత తెలుగు కళా సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ రాచకుళ్ళ మధు, శ్రీ సుందరం గారిని ముచ్చటైన మాటలతో సభకు పరిచయం చేశారు. తరువాత ప్రధానోపన్యాసకులు శ్రీ సుందరం గారు తెలుగు పంచ కావ్యాలను గురించి సుమారు 90 నిమిషాలసేపు సోదాహరణంగా ప్రసంగించారు. సంస్కృతంలో కాళిదాసు “**కుమారసంభవం**” , “**రఘువంశం**”, భారవి “**కిరాతార్జునీయం**”, మాఘుని “**శిశుపాలవధ**”, శ్రీహర్షుని “**నైషధ చరిత**" - సంస్కృత పంచ మహాకావ్యాలు అని , తన అభిప్రాయంలో శ్రీనాధుని “**శృంగార నైషధం**”, శ్రీ కృష్ణదేవ రాయల “**ఆముక్త మాల్యద**”, అల్లసాని పెద్దన “**మనుచరిత్ర**”, తెనాలి రామ కృష్ణ కవి “**పాండురంగ మహాత్యం** ”, రామరాజభూషణుని “**వసుచరిత్ర**” తెలుగు పంచకావ్యాలని అన్నారు. ఇంకా తన ప్రసం గం లో కవిత్రయ ప్రసక్తి, నన్నయగారు చంపూకావ్య పద్ధతిని ప్రవేశపెట్టడం తెలుగుసాహిత్యానికి చేసిన మేలు, సంస్కృతంతో కూడా కలిపి అన్ని భాషలలో వ్రాయబడిన భారతాలన్నిటిలో తెలు గు భారతానికి ఉన్న ప్రత్యేకత, ప్రశస్తి గురించి వివరించారు. శృంగారనైషధాన్ని గురించిన ప్రసక్తిలో శృంగారమంటే సర్వాలంకారభూషితంగా వ్రాయబడిందని అర్థం చెబుతూ, అది శృంగారరసం అని కాదు అని వివరించారు. ఈ సందర్భంగా శ్రీనాధుని ప్రతిభ, అతని ఆత్మగౌరవం. నైషదకథలో కొన్ని మార్పులలో ఉన్న విశేషాలు కూడా సభికులకు వివరించారు. తదుపరి శ్రీ కృష్ణ దేవరాయల ఆముక్త మాల్యద, దీనిలో కొన్ని కథా విశేషాలు. రాయల ప్రతిభా పాండిత్యాలు వివరించి అల్లసాని పెద్దన మనుచరిత్ర, ప్రవరాఖ్యుని గుణ విశేషాలు, సంక్షిప్తంగా కథా విశేషాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సభికుల ప్రశ్నలకు సమాధానాలు, వారితో అభిప్రాయాలను పంచుకోవడం జరిగింది. తెనాలి రామకృష్ణ కవి పాండురంగ మహాత్మ్యము గురించి వివరిస్తూ కవి జీవిత విషయాలు, నిగమశర్మ కథ, నిగమశర్మ అక్క ప్రసక్తి. రామకృష్ణ కవి హాస్యం తదితరాలపై ప్రసంగించారు. చివరగా రామరాజ భూషణుని వసుచరిత్ర. కథా విశేషాలు తెలియజేస్తూ, ఈ శ్లేషకావ్యం నుంచి సోదాహరణ ప్రసంగం చేసారు. ఈసందర్భంగా శ్రీ సుందరం గారు చెప్పిన పిల్ల వసుచరిత్రల ప్రసక్తి ఆసక్తికరంగాసాగింది. ప్రసంగానంతరం శ్రీమతి భావరాజు భారతి వందన సమర్పణ చేసారు. తదనంతరం తెలుగు కళా సమితివారి ఆధ్వర్యంలో ఉగాది సంబరాల ప్రధానవేదికపై శ్రీ రాళ్ళపల్లి సుందరం గారిని దుశాలువాతో సత్కరించారు. సన్మానానికి స్పందిస్తూ శ్రీ సుందరం గారు “తెలుగు గడ్డపై పుట్టి, కన్నడ నాట స్థిరపడి, భారత దేశం నుంచి అమెరికా వచ్చిన తన మనసంతా “తెలుగే”నన్నారు. (తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవ చేస్తున్న “**సాహిత్య భారతి**” తెలుగు కళా సమితి, తెలుగు జ్యోతికి సంబంధం లేని స్వతంత్ర సంస్థ.)



## న్యూజెర్సీ తెలుగు కళా సమితి వారి ఉగాది సంబరాలు

దుర్ముఖి నామ సంవత్సర ఉగాదిసంబరాలను న్యూజెర్సీ తెలుగు వారు తెలుగు కళా సమితి ఆధ్వర్యంలో ఏప్రిల్ 16 న ఉడ్ బ్రిడ్జి హైస్కూలు వారి ఆడిటోరియంలో వేడుకగా జరుపుకున్నారు. ఈ సంబరాలలో దాదాపు 600 మంది తెలుగు వారు పాల్గొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. కన్నులవిందుగా జరిగిన ఈ కార్యక్రమంలొ నూతన కార్యవర్గ ప్రమణస్వీకారం చక్కటి ప్రమా ణాలతొ జరిగింది. వేద పండితులు శ్రీ రవీంద్రశర్మ గారు మంత్రో చ్చారణ జరుపగా తెలుగు కళా సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ గండి శ్రీనివాస్, శ్రీ గురు ఆలంపల్లి, శ్రీ మధు అన్నా, శ్రీ వంశీ కొప్పురా వూరి, శ్రీమతి శ్రీదేవి జాగర్లమూడి, శ్రీమతి ఉమా మాకం జ్యోతి ప్రజ్వలనంతో సాయంత్రం నాలుగు గంటలకి కార్యక్రమం ప్రారంభిం చారు. అమెరికా జాతీయగీతం, ప్రార్ధన అనంతరం శ్రీ రవీంద్రశర్మ గారు చేసిన పంచాంగ శ్రవణం సభికుల ఆసక్తిని చూరగొన్నది.

తన తల్లి గారు శ్రీమతి చల్లా సత్యవతి గారు రాసిన ప్రతేక ఉగాది పాటను శ్రీమతి గిరిజా కొల్లూరి పాడి ఆహుతులను అలరిం చారు. ఈ సంబరాలలో భాగంగా "హోప్4స్పందన" బృందం మరి యు తె.క.శ. వారి ఆధ్వర్యంలొ నిర్వహించబడుతున్న "**పాఠశాల**" విద్యార్ధుల ప్రదర్శనలు జరిగాయి. శ్రీమతి రేణు తాడేపల్లి గారు చేసి పంచిన ఉగాది పచ్చడి అందరి ప్రశంసలను చూరగొన్నది. ప్రతిఒక్కరూ పచ్చడి రుచుల ను ఆస్వాదించారు. శ్రీమతి రేణు గారు సభాకార్యక్రమాలను నిర్వ హించడంలొ కూడా ఎంతో తోడ్పాటుని అందించారు.

వుడ్ బ్రిడ్జి మేయర్ శ్రీ జాన్ మేకోర్మిక్ గారు ఈ ఉగాది సంబరాలలో ప్రతేకంగా పాల్గొని ఉగాది శుభాకాంక్షలు తెలియజే సారు. అమెరికా తెలుగు వారి ఆప్తుడైన శ్రీ ఉపేంద్ర చివుకుల గారు కూడా అందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు.


అనంతరం శ్రీ మధు అన్నా మరియు గురువు శ్రీమతి రేఖ బ్రహ్మానందం గారి ఆధ్వర్యంలో 50 మంది 30 నిమిషాలపాటు ఆలపించిన అయిదు భద్రాచల రామదాసు కీర్తనలు సభికులను ఆనందం లో విహరింపజేసాయి. వయస్సు నియమం లెకుండా పిన్నలు, పెద్దలు, స్త్రీలు, పురుషులు కలిసి ఈ కీర్తనలను కలసి పాడి వినిపించడం ఈ సంబరాల ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలు గు పాటలకు విలువలనిచ్చి ప్రోత్సహిస్తున్న TFAS కార్యవర్గాన్ని సభికులు ఎంతో అభినందించారు.

మార్పులు చేయబడ్డ TFAS బైలాస్ ని మెంబర్ల ఆమోదం కోసం శ్రీ మధు రాచకుళ్ళ గారు బైలాస్ కమిటీ సహకారంతో అన్ని వివరాలను వీడియోలో ప్రదర్శించారు. ఈ సంబరాలలో పత్యేకంగా నిర్వహించిన సాహితీసదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీ రాళ్ళపల్లి సుందరం గారిని శ్రీ మధు రాచకుళ్ళ గారు సభకు పరి చయం చేసి సత్కరించారు.

నూతన అధ్యక్షులు శ్రీ గురు ఆలంపల్లి తమ కమిటీ రాబోయే రెండుసంవత్సరాలలో నిర్వంహించబోయే కార్యక్రమాల గురించి తెలియ చేసారు. వీడ్కోలు చెప్పిన పాత ట్రస్టీలను, తెలుగు జ్యోతి, బైలాస్ మరియు ఎలక్షన్ కమిటి సభ్యులను జ్ఞాపికలతో సత్కరించారు.తెలుగు వంటకాలతో వడ్డించిన విందు భోజనం అందరి అభిమానాన్ని చూరగొన్నది. శ్రీ సిల్విస్టర్ గారు చేసిన Mimicry ప్రదర్శనను, సినీ గాయకులు శ్రీమతి అంజనా సౌమ్య మరియు శ్రీ డింకర్ గారు ఆల పించిన పాత, కొత్త సినీ గీతాలను ప్రేక్షకులు చప్పట్లతో, కేరింతలతో ఆనందించారు. సినీ గీతాలాపన సభికులను ఉర్రూతలూగించింది.

శ్రీ వసంత నాయుడు మరియు శ్రీ రంగా మాడిసెట్టి గార్లు రిజిస్ట్రేషన్ మరియు అనేక ఇతర సౌకర్యాలను పర్యవేక్షించారు. శ్రీ శ్రీనివాస్ బర్తవరపు గారు వెండర్ సదుపాయాలను పర్యవేక్షించా రు. శ్రీ విద్యా సాగర్ అమ్ముగారు వేదిక ఏర్పాట్లను పర్యవేక్షించగా శ్రీ సత్య నేమన గారు వీడియో ఏర్పాట్లను నిర్వహించారు. విజయ వంతంగా జరిగిన ఈ సంబరాలకు వ్యాఖ్యాతలుగా భాను దివాకర్ల మరియు శ్రీరెడ్డి గార్లు వ్యవహరించారు. ఈ సంబరాలలో TATA, NATS, ATA, TANA, NATA, KALABHARATHI సభ్యబృందా లు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు మరియు తమ సహ కారం తెలియజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమా లను తిలకించిన వారికి మరియు సహకారం అందించిన వారికి నూతన కార్యదర్శి శ్రీమతి శ్రీదేవి జాగర్లమూడి ప్రతేకంగా ధన్యవాదా లు తెలియజేసారు.

భారత జాతీయగీతం జనగణమణ తో సభ ముగిసింది.


... YOUR JEWELER FOR EXQUISITE DESIGNS ...
... HALLMARK JEWELLERY ...
... BEST IN QUALITY AND PRICES ...
... EXCELLENT CUSTOMER SERVICE ...
... WE BUY AND EXCHANGE OLD GOLD ...
... WE BUY AND SELL 24K GOLD AND SILVER BARS / COINS ...
Swarna Jewels
Quality, our Tradition
2101 STREET ROAD BENSALEM PA 19020
WWW.SWARNAJEWELS.NET
PH: (215)-633-0708
TIMINGS:
11:30 AM – 7:30 PM
TUESDAY CLOSED
For more details, contact store.

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o Satya Nemana**
**79 Oak Creek Rd,**
**East Windsor, NJ 08520**

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**

*****************************************************************************************

Pediatric and Adolescent Care Associates

## Ravi S. Chennapragada, MD, FAAP

*Board Certified in Pediatrics*
*Experienced and individualized care*

Daytime, evening, or weekend appointments available

*On call 24 hours a day, 7 days week for emergencies*
*Free pre-natal consultation*
*Most insurance plans accepted*

Attending pediatrician at:

*Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center*
*JFK Medical Center ▪ Somerset Medical Center*

▪ *Two convenient locations* ▪

*676 Route 202-206 North, Building 2*
*Bridgewater, New Jersey*
*(908) 927-1155*

*1667 Oak Tree Road*
*Edison, New Jersey*
*(908) 927-1155*